# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ వీరగంగమ్మ తల్లి ఉత్సవాలు

లోపలి పేజీలో


ఏలూరు | సంపుటి:01 | సంచిక:74 | శనివారం | మార్చి 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




# పిడీఎస్... పిడీఎస్.. పిడీఎస్ ..

2

## పట్టుకునేదెవరు... పట్టించుకునేదెవరు...

అన్నామో
రామా..చంద్రా అంటుంటే...
-కోటా రాగానే కొట్టేస్తున్న చారి

-నడీరేయి నేరుగా
తరలిస్తున్న నరేంద్రుడు...
-పేరుకు ఎండియు రెడ్డి....పంపెది
రహస్య రహదారి లో ..
-సింగ్ నగర్ నుంచి పొద్దుపోవడం
ఆలస్యం..
-పక్కా ప్రణాళిక తో తరలిస్తున్న ప్రసాదం...
-కృష్ణ లంకలో కొల్లగొడుతున్న కొట్టు
సుబ్బరావు...
-గన్నవరం లో గన్నీ బ్యాగులతో గప్ చిప్

కాకుండా
-పేరుకే రాముడు...పేదల పాలిట రావణుడు
లాగా...
-పేదల బియ్యం పంది కొక్కులపాలవు
తుంటే...
దొడ్డి -దారిలో వెళ్తున్న రేషన్ బియ్యం...
-పేరుకే పేదలకు వెళ్ళేది ఆపై అక్రమంగా
రవాణా...
-జోరుగా కొనసాగుతున్న రేషన్ అక్రమ
రవాణా...

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
చేష్టలుడిగిన విజిలెన్స్..
-ఎక్కడ ఉందో ఎన్ఫోర్స్ మెంట్ఎందుకు
ఈ నిర్లక్ష్యం...
-బియ్యం మాఫియా అంటూనే
నియంత్రణ చేయలేని మంత్రి ..
-పిడిఎస్ పై అసెంబ్లీ లో ముచ్చట్లే నా ..
-మాఫీయా ను తుద ముట్టించే
చర్యలుంటాయో లేదో మరి..

# స్కూలు కిట్స్, గుడ్లు, చిక్కీల్లో వెయ్యికోట్లు ఆదా!

**-రాబోయే నాలుగేళ్లలో ఎపి మోడల్ ఎడ్యుకేషన్**

**-నైతికత, మహిళల గౌరవంపై ప్రత్యేక పాఠ్యాంశాలు**

**-వచ్చే కేబినెట్ లో టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ ప్రతిపాదన**

**-శాసనసభలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాబోయే అయిదేళ్లలో స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల కొనుగోళ్ల టెండర్లలో అవకతవకలను అరికట్టి రాష్ట్ర ఖజానాకు వెయ్యికోట్లు ఆదా చేయబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. టెండర్లలో పారదర్శక విధానాలను అమలుచేయడం ద్వారా పెద్దఎత్తున ఖజానాకు నిధులు ఆదా చేస్తున్నాం. ఒక్క చిక్కీల్లోనే 63 కోట్లు (36శాతం) ఆదా చేశాం, రాబోయే అయేదేళ్లలో



రూ.300 కోట్లకు పైగా చిక్కీల్లో నిధులు ఖజానాకు ఆదా అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

మిగతా 2లో

కేబినెట్ సమావేశం...

# ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం

**-సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ**

**-పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు**

**-పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజి ఏర్పాటుకు ఉచిత భూ కేటాయింపు రాజమండ్రిలో ఓల్డ్ హేవ్ లాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల భూమి కేటాయింపు.టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం.సీతంపేట ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూ కేటాయింపు. డీపీవోల క్యాడర్ క్రమబద్దీకరణపై ప్రతిపాదనలకు ఆమోదం. పౌర సేవలు ప్రజలకు నేరుగా అందేలా కేడర్లో మార్పులకు ఆమోదం

# వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

2

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న.. ఊపిరితిత్తుల వ్యాధితో తన భర్త మరణించాడని రంగన్న భార్య వెల్లడి

ఇవాళ కేబినెట్ భేటీ అనంతరం, రంగన్న మృతిపై మంత్రివర్గంలో చర్చ.. గతంలో పరిటాల హత్య కేసులోనూ

సాక్షులు ఇలాగే మరణిస్తూ వచ్చారన్న చంద్రబాబు

# జ్యోతిక్షేత్రం పవిత్రతను కాపాడాలి



ప్రజాభూమి ప్రతినిధి,కడప:

జిల్లాలో ప్రముఖ మైనది అవధూత కాశినాయన నడయాడిన నేల జ్యోతిక్షేత్రం. ఏ వేళలో వెళ్లినా భక్తులకు, బాటసారులకు ఆకలి తీరుస్తున్న ఈ క్షేత్రం రాయలసీమకే గర్వకారణమని తెలుపుతూ కీకారణ్యమైన పొన్నంబలమేడు మకరజ్యోతి

**-భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**-ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ**

దర్శనానికి కోట్లాది మంది భక్తులకు దర్శనానికి అక్కడి కేరళ ప్రభుత్వం అనుమతి ఇవ్వడమే కాకుండా భక్తులకు సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు కూడా చేస్తుందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శేషాచలం కొండల్లో ఉన్న అంజనాద్రి,గరుడాద్రి, నారాయణాద్రి, నీలాద్రి, శేషాద్రి, వెంకటాద్రి మరియు వృషభాద్రి వంటి ఏడు పర్వతాలను దర్శించేందుకు అనుమతి ఇస్తుందని తెలిపారు.

మిగతా 2లో



ప్రజాభూమి

# ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలి




ప్రజాభూమి పలాస:

ఉద్దాన ప్రాంతాన్ని ఉరి తీసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనలో వెంటనే రద్దు చేయాలని కోరుతూ మార్చి 18 19 తేదీలలో గ్రామాలలో జరిగే ప్రజా చైతన్య పాదయాత్రలు జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు పలాసలో శుక్రవారం టీ కే ఆర్ కళ్యాణ మండపంలో మాదో మదనం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్... పిడిఎస్ ..పిడిఎస్ ..

(ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ)

మానవత్వం మంట కలిసింది. పేద వాడి కడుపు కాస్త అన్నము లేక అన్నామో రామచంద్ర అంటూ అలమటిస్తూ అల్లాడిపోయే పరిస్థితి నెలకొంది. పేద ప్రజలకు కాస్త ఊరట కల్పించే దిశగా నాడు అన్న నందమూరి తారకరామారావు కిలో రెండు రూపాయల బియ్యాన్ని పేద ప్రజలకు అందించారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదలకు అందించే రేషన్ బియ్యం ఆపలేదు.కొన్ని ప్రభుత్వాలు బియ్యం రేటు పెంచిన తరువాత ప్రభుత్వాలు కిలో బియ్యం రెండు రూపాయలకే తెల్ల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఆ పేదల బియ్యం ఏళ్లతరబడి లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి ఇతర దేశాలకు అమ్ముకుని కోట్లు కూడబెట్టుకుని పబ్బం గడుపుకుంటు న్నారు.ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో విచ్చలవిడిగా రేషన్ అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకునే వారు లేకపోయారు.పేదల బియ్యాన్ని రూపాయి అసచూపి పేద ప్రజల నుండి కొనుగోలు చేసి రైస్ మిల్లు లో మెరుగులు దిద్ది లారీలకు

లారీలు రవాణా చేస్తున్న రవాణా శాఖ అధికారులు చూడడం లేదు.సమాచారం ఇస్తేనే పోలీసులు పట్టుకుంటున్నారు. ఇక అసలైన వ్యవస్థ రెవెన్యూ శాఖ నిద్రమత్తులో ఉందనే చెప్పాలి. గతంలోఒక డీఎస్ ఓ కి నేరుగా సమాచారం ఇస్తే గాని అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేయలేదు. అదే తరహాలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఒకవ్యాపారి ఓ పెద్ద మాఫీయానే నడువుతున్నాడు.ఆ సామ్రాజ్యంలో అడుగుపెట్టాలంటే అన్నిటి మీద ఆశ వదులుకుని వెళ్ళాలి. ఒక వేల వెళితే ఆయన ఇచ్చిన చిల్లర చేత భూని రావాల్సిందే. లేదంటే దాడులు చేయడం,పొరపాటున రాత్రి వేలల్లో వెళితే ఇక అంతే నని ఆ నోట ఈ నోట వినిపిస్తున్నా పట్టించు కునేవారు లేకపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పౌర సరఫరా శాఖా మంత్రి అనేక తనిఖీలు చేసిన అక్క ఆరాటం తప్ప భావ బ్రతుకు లేదన్న చందానా పరిస్థితి తయారైంది.ఇక పోతే ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో అక్రమరేషన్ తరలించే లారీలను పట్టుకునే నాధుడే లేక పోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పగలు రాత్రి లేకుండా అక్రమ రవాణా చేస్తుంటే ఇబ్రహీంపట్నం అడ్డదారిలో లారీలు తిరుగుతూ నే ఉన్నాయి.ఏదో నామమాత్రంగా తనీఖీలు చేసి పట్టుకుంటున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో వీరులపాడు మండలం, నందిగామ, జగ్గయ్యపేట, విస్సన్నపేట ,మైలవరం, తిరువూరు,లింగాల ప్రాంతాల్లో విరివిగా రేషన్ అక్రమ రవాణా చేస్తున్నట్లు బహిరంగంగా నే తెలుస్తుంది.ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూడా పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, గుంటూరు ,వినుకొండ ,పల్నాడు,మంత్రి సొంత ఇలాఖ తెనాలితో పాటు ఇతర ప్రాంతాల్లో విచ్చలవిడిగా రేషన్ అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉన్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మెట్రిక్ టన్నులు రెషన్ బియ్యం సీజ్ చేసి నట్లు మంత్రి మనోహర్ ప్రకటించారు.అయితే ఈ పట్టుబడిన బియ్యం తిరిగి ఎక్కడికి వెల్లాలో అక్కడికె పేద ప్రజల ద్వారా అందాయన్నది జగమెరిగిన సత్యం.

తిరువూరు మైలవరం నూజివీడు,నందిగామ, జగ్గయ్యపేట, బెజవాడ ప్రాంతాల్లో ఏళ్లతరబడి రేషన్ దందా నిర్వహిస్తున్న బడాస్మగ్గర్లు సిండికేట్ అయ్యేందుకు కూడా చర్చలు జరిపి కూటమి ఎమ్మెల్యేల సహకారాన్ని కోరుతూ ముందుకు వెళ్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ రేషన్ బియ్యం అక్రమరవాణా చేసే ఒక వ్యక్తి విజయవాడలో స్థిర పడి నూజివీడు, తిరువూరు, మైలవరం,కంచిక చర్ల ప్రాంతాల్లో టీమ్ లు పెట్టుకుని ఎంతో కాలంగా ఈ రేషన్ దందా నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయసమాచారం.ఇక పోతే లింగాల గ్రామంలో పెద్ద రేషన్ మాఫీయా ఉన్నట్లే సమాచారం. ప్రధాన రహదారి ప్రక్కనే అనేక లారీలు ఉండి వాటిలో రేషన్ బియ్యం ఉన్నట్లు కూడా సమాచారం. ఇక వీరులపాడు పరిధిలో అయితే పుష్ప 12345 సినిమా కు మించి రేషన్ దందా నిర్వహిస్తున్న రని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి నెల 20వతేది నుండి ఒకటో తేదీవరకు ప్రభుత్వం రేషన్ పేదలకు పంపిణీ నిమిత్తం డీలర్లకు చేరిస్తే ఆ తరువాత ఒకటో తేదీ నుండి పదిహేను ఇరవై తేదీ వరకు రేషన్ మాఫీయా వారు తరలింపు చేస్తుంటారని తెలుస్తోంది. రోజుకు ఒక్కో ప్రాంతాన్ని నుంచి పదుల సంఖ్యలో లారీలలో రేషన్ బియ్యం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారం ఏ ప్రభుత్వం ఉన్నా ఆయా పార్టీ నేతల అండదండలతోనే జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.తెనాలి లో అశోకుడు అడ్డ దిడ్డంగా అదురు బెదురు లేకుండా అమాత్యుల అండ దండ ఉన్నాయంటూ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గన్నవరం లో అయితే పైకి రాముడు లా ఉంటూ పేదల పాలిట రావణాసురుడు లాగా పేదల పొట్ట కొట్టి తన కడుపు నింపుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కృష్ణ లంక లో ఓ సుబ్బారావు, అప్పారావు లు అప్పనంగా దోచుకుని వడ్లమూడి రైస్ మిల్ లకు తరలించి దండుకుంటున్నట్లు తెలుస్తోంది. మంగళగిరి నరేంద్రుడు, సింగ్ నగర్ మరో ఇంద్రుడు రెషన్ కోసం తన్నుకు చస్తూ పోలీస్ స్టేషన్లలో సెటిల్ మెంట్ లు చేసుకుని జేబులు నింపుకుంటు జీవనం సాగిస్తున్నట్లు చర్చలు అనోట ఈ నోట వినిపిస్తున్నాయి. ఇక గురునాధం, గురుమూర్తి లు గుట్టుచప్పుడు కాకుండా గొడౌన్ లకు తరలించి ఇతర ప్రాంతాలకు చేరవేస్తున్నట్టు సమాచారం. ఇక కంకిపాడు లో ఫణి పెద్ద స్థాయిలో పేదల బియ్యం తరలిస్తున్నా అధికారులు ఆయన పడగ కింద నీడతో సేద తీరుతున్నట్టు సమాచారం అందుతోంది. అక్కడి వెళితే కుక్కలు వదిలి వాటితో కాటేపిస్తాడని కొంతమంది చెప్పుకుంటున్నారు.ఇవన్నీ సంబంధిత అధికారులకు తెలియవా అంటే వారి కనుసన్నల్లోనే అంతా మాయ జరుగుతుందనేది జగమెరిగిన సత్యమని చెబుతున్నారు అక్కడి ప్రాజెసలు. చివరికి ప్రజలే అమాయకులు గా మిగిలిపోయి అన్నామో రామచంద్ర అని ఈ తప్పుడు అధికారు,రాజకీయ నాయకులపై పడి బోరున విలపించే పరిస్థితి ఏర్పడక తప్పదని మేధావి వర్గాలు భావిస్తున్నాయి.ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యం ఏ విధంగా నెరవేరుతుందో చూడాలి... ఈ అక్ర మార్కులను తుదముట్టి స్తారో లేదో అంటే వేచిచూడాలి.

# వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. రంగన్న ఊపిరితిత్తుల వ్యాధితో మరణించాడని ఆయన భార్య చెబుతున్నప్పటికీ, పలు వైపుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ అనంతరం వాచ్ మన్ రంగన్న మృతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ సాక్షులు ఇదే విధంగా మరణిస్తూ వచ్చారని... ఇప్పుడు వివేకా హత్య కేసులో అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాగా, వివేకా హత్య జరిగినప్పుడు జగన్, వైఎస్ భారతిలను కారులో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడన్న విషయం, వివేకా హత్య గురించి కారులో జగన్, భారతి మాట్లాడుకున్న మాటలను ఆ డ్రైవర్ విన్నాడని, ఆ తర్వాత అనుమానాస్పదంగా మృతి చెందాడంటూ గతంలో జరిగిన ప్రచారంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వివేకా వ్యవహారానికి సంబంధించి ఇప్పటిదాకా ఏడుగురు మరణించారని కూడా చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాను అనేకసార్లు చెబుతున్నానని గుర్తుచేశారు. కాగా, వాచ్ మన్ రంగన్న మృతి వెనుక పోలీసుల హస్తం ఉందంటూ వచ్చిన వార్తలపై డీజీపీ స్పందించారు. డీజీపీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రంగన్న మృతిలో అనుమానాలు ఉన్న మాట నిజమేనని, పోలీసుల విచారణలోనూ ఆ విషయం స్పష్టమైందని అన్నారు.

# జ్యోతిక్షేత్రం పవిత్రతను కాపాడాలి

మొదటిపేజీ తరువాయి

రాయలసీమ జిల్లాలతో పాటు కోస్తా జిల్లాలైన నెల్లూరు ప్రకాశం జిల్లా వాసులకు ఆరాధ్య దైవమైన కాశినాయన ఆశ్రమాన్ని కాపాడాలని, టైగర్ జోన్ కాబట్టి రక్షణ కోసం దేవాలయం చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులను కోరారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వం చొరవ తీసుకుని అటవీశాఖ నుండి ఆటంకాలు లేకుండా అనుమతి తీసుకుని భక్తుల మనోభావాలను కాపాడాలని కోరారు

# న్యాయమా.. నువ్వెక్కడ..!?

చట్టానికి కళ్ళే కాదు..చెవులు ముక్కు ఇంకా ఏ అంగము కూడా సక్రమంగా పనిచేయని వ్యవస్థలో మనం ఉన్నామేమో అనిపిస్తుంది కొన్ని అంశాలను గమనిస్తే.. మన దేశంలో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు కొన్ని అద్భుతంగా ఉండి ఉండవచ్చేమో గాని చాలా తీర్పులు గుడ్డిగా ఇస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి..ముఖ్యంగా మన దేశంలో ప్రధానంగా అందరినీ కలచి వేసే అంశం కోర్టుల్లో జరిగే జాప్యత..DELAYED JUS-TICE IS DENIED JUSTICE అనే నానుడికి అచ్చంగా అద్దం పడుతూ మన న్యాయస్థానాల్లో కేసులు ఏళ్ల తరబడి పెండింగులో ఉంటూ న్యాయానికి అన్యాయం చేయడమే గాక ప్రభుత్వంపై తీవ్రమైన భారాన్ని మోపుతూ ఉంటాయి.ఫాయిదా లేని వాయిదాలతో కోర్టులు కేసులను నాన్చుతూ ఎప్పటికీ తీర్పులు ఇవ్వక కేసులు పేరుకుపోయేలా నడుస్తున్న వ్యవస్థ ఉండి ఏమిటి..లేకపోతే ఏమిటి..!? మన దేశంలో ఉన్న 1350 పైచిలుకు జైళ్లలో ఎన్నో ఏళ్లుగా మగ్గిపోతున్న సుమారు ఐదు లక్షల మంది ఖైదీల్లో సుమారు 80 శాతం మంది అండర్ ట్రయల్ ఖైదీలుగా ఉంటూ కోర్టుల తీర్పు కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తూ ఉంటారు.మన న్యాయస్థానాల్లో ఐదు కోట్లకి పైగా కేసులు ఇప్పటికీ పెండింగులో ఉన్నాయంటే ట్రయల్స్ ఎంత వేగంగా జరుగుతున్నాయో ఊహించవచ్చు. క్రిమినల్ కేసుల్లో 90% వరకు కేసులు కొట్టివేతకు గురవుతున్నాయంటే మన పోలీసులు ఎంత అద్భుతంగా.. పటిష్టంగా సాక్ష్యాలు సమర్పిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు..బెయిల్.. స్టే..ఈ రెండు ఈ దేశంలో నిందితులను కాపాడే అస్త్రాలు..న్యాయం కంటే సులువుగా దొరికే ఈ ఆయుధాలు సులభంగా దొరికేస్తాయి..ఏళ్ల తరబడి అమల్లో ఉంటాయి.కింద కోర్టు ఇచ్చిన తీర్పులను పై కోర్టులు తిరగేసి చెబుతున్నసందర్భాలు కోకొల్లలు..మరి కింద కోర్టులు దేనికి ఉన్నట్టు..సరైన తీర్పులు చెప్పలేని కింద కోర్టుల న్యాయమూర్తులకుఅలాంటి సందర్భాల్లో మంద లింపులు.. పెనాల్టీలు ఉండవా..మన దేశంలో జైళ్ళు ఖైదీల్లో పరివర్తన తెచ్చే కేంద్రాలుగా కాక ఖైదీలు మరింత తీవ్రమైన నేరాలు చేసే శిక్షణా కేంద్రాలుగా ఫరిడవిల్లుతున్నాయంటే ఆశ్చర్య పోవాల్సిన పని లేదు.ఔను మరి..అక్కడ అప్పటికే ఏళ్ల తరబడి తిష్ట వేసుకుని ఉండే సీనియర్ ఖైదీలు తమ అనుభవాన్నంతటినీ రంగరించి మరీ కొత్తవారికి శిక్షణ ఇవ్వడం పరిపాటి.అలా జైల్లో ఉండి కూడా బయట నేరప్రపంచాన్ని శాసించే బడా నేరగాళ్లు ఎందరో..బయటికి వచ్చాక అలాంటి నేరస్థులు మరింత పెద్ద బాసులుగా అవతరిస్తారు.ఇదంతా జైళ్లలో ప్రభుత్వ ఖర్చుతో తిని తెగబలిసే క్రమంలో జరిగే పెద్ద ప్రక్రియ..నిజంగా సిగ్గు పడాల్సిన విషయం ..ఇంత జరిగి..అంత జాప్యమూ అనివార్యమై..చివరకు 80 శాతం కేసుల్లో నిందితులు నిర్దోషులైపో తారు.శిక్షలు పడినా నామమాత్రం.. అందుకే..అందుకే..ఈ గొప్ప దేశంలో క్రైం రేటు నానాటికీ పెరుగుతూ ఉంటుంది.ఎంత నేరం చేసినా నో ఫియర్..కాలరేగరేసుకుని జైలుకి వెళ్లి కొన్నాళ్ళకేబోర విరుచుకుని బయటికి వచ్చి..ఇక నేనేం చేసినా పీకేవాడు లేదని విర్రవీగే వ్యవస్థలో బిక్కుబిక్కుమని బ్రతుకులు వెళ్లదీసే రాజ్యం ఇది ..కాపాడా ల్సిన పోలీస్ అలాగే ఉన్నాడు..కాపు కాయాల్సిన పాలక వ్యవస్థఎవరికి కాపు కాస్తున్నదో అందరికీ తెలిసిందే..

ఈఎస్కే..జర్నలిస్ట్
(కొంత అనువాదం..
ఇంకొంత రచన..)

# స్కూలు కిట్స్, గుడ్లు, చిక్కీల్లో వెయ్యికోట్లు ఆదా!

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, కరిక్యులమ్ మార్పులు, మౌలికసదుపాయాలపై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ...స్కూల్ కిట్స్ లో కూడా 8 నుంచి 9శాతం వరకు అంటే 70కోట్లవరకు ఆదా అవుతుంది. కోడిగుడ్లలో కూడా 10నుంచి 12శాతం తగ్గింది. రేట్లు తగ్గించడంతోపాటు క్వాలిటీ మెయింటెన్ చేయాలని అధికారులకు చెప్పాను. విద్యావ్యవస్థలో సంస్కరణల అమలుపై మేం దృష్టిసారించాం. స్కూల్ కిట్స్ విషయంలో థర్డ్ పార్టీతో మానిటరింగ్ పెట్టాం. టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు బరువుగా ఉన్నాయని పలువురు చెప్పడంతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పుస్తకాల బరువు తగ్గించేందుకు మహారాష్ట్ర మోడల్ లో సెమిస్టర్ వారీ విధానం తెస్తున్నాం. స్కూలు కిట్స్ లో ఇంకా ఎక్కువ ఆదా అయ్యేది, కానీ యూనిఫాం నాణ్యతగా ఉండాలనే ఉద్దేశంతో టూ సైడ్ ప్రింటింగ్ తో మంచి క్లాత్ ఇచ్చాం, ప్రస్తుత యూనిఫాం మరో ఏడాది కూడా వాడవచ్చు. అందువల్ల యూనిఫాంలో సేవింగ్స్ తగ్గింది.ఈనెలలోనే మెగా డిఎస్సీ ప్రకటన1994 నుంచి 2024వరకు డిఎస్సీల ద్వారా 2.53లక్షల ఉపాధ్యాయులను నియమించగా, టిడిపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నపుడు 71శాతం 1,80,272 పోస్టులు భర్తీచేశాం. విద్యపట్ల మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం డిఎస్సీ ఫైలుపై పెట్టారు, అందులో భాగంగా పారదర్శకంగా టెట్ కూడా నిర్వహించాం. టెట్ నుంచి నోటిఫికేషన్ ప్రకటించే లోపు సమస్యలపై వన్ మ్యాన్ కమిషన్ కూడా వేశాం. దానివల్ల కొంచెం జాప్యమైంది. ఎట్టి పరిస్థితుల్లో 16,347 పోస్టుల భర్తీకి మార్చిలో నోటిఫికేషన్ ఇస్తున్నాం. 1994నుంచి ఇప్పటివరకు డిఎస్సీపై పడిన కేసులన్నింటినీ పరిగణనలోకి తీసుకొని బెస్ట్ నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించాను. పాఠశాల విద్యలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. జిఓ 117 ప్రత్యామ్నాయంపై ఉపాధ్యాయ సంఘాలతో సుమారు అయిదున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించా. మన ప్రభుత్వం పరదాలు కట్టుకుని, 144 సెక్షన్ పెట్టి పాలించేది కాదు. ప్రజలకు జవాబుదారీ తనం ఉండాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం. చర్చలు జరిపిన సంఘాల్లో వైసిపి అనుబంధ సంఘం కూడా ఉంది. వాళ్లు లోపల ఏం మాట్లాడలేదు, అన్నీ బాగున్నాయని వెళ్లారు. అందరితో చర్చించి జిఓ 117 రద్దుచేసి, ప్రత్యామ్నాయం తెస్తాం. పారదర్శకంగా సీనియారిటీ లిస్టు ప్రకటనఏపి చరిత్రలో మొదటిసారి టీచర్స్ సీనియారిటీ లిస్టు పబ్లిష్ చేయబోతున్నాం. సాధారణంగా సీనియర్ లిస్టులు గందరగోళంగా ఉంటాయి. ఈసారి మేం ప్రకటించిన లిస్టులో తప్పులు ఉంటే డిఇఓ వద్దకు వెళ్లి సరిచేసుకోవచ్చు. వచ్చే కేబినెట్ కు టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెస్తాం. అది కూడా పూర్తి పారదర్శకంగా చేస్తున్నాం. టీచర్ల బదిలీల్లో ఎవరివద్దకు పైరవీలకు వెళ్లాల్సిన పనిలేదు. విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులు కీలకపాత్ర. లేనిపోని యాప్ లు, రాజకీయ జోక్యం వల్ల వారు విద్యార్థులకు సరిగా చదువు చెప్పలేకపోతున్నారు. గత ప్రభుత్వం పెద్దపెద్ద మాటలు చెప్పింది. మాజీ సిఎంకు ఆత్మతో మాట్లాడటం ఇష్టం. ఆత్మలతో మాట్లాడి ఐబి, సిబిఎస్ఇ, టోఫెల్ అంటూ అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారు. ఐబి స్కూళ్లు పెట్టకుండానే కేవలం రిపోర్టు తేవడానికి 5కోట్లు ఖర్చుపెట్టారు. టోఫెల్ అమలు చేయలేదు. సిబిఎస్ఇ మోడల్ మాక్ ఎగ్జామినేషన్ పెడితే 90శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇందులో బాలికల ఫెయిల్ అయితే ఆ ప్రభావం సామాజిక సమస్యగా తలెత్తుతుంది. చదువు మధ్యలో ఆపేసి వారికి పెళ్లిళ్లు చేస్తారు. అందుకే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలను సిద్ధం చేసి మూడేళ్ల తర్వాత సిబిఎస్ఇ అమలు చేద్దామని నేను చెప్పారు. ప్రభుత్వ విద్య బలోపేతం చేయడానికి వన్ క్లాస్ – వన్ టీచర్ ఉండాలని మేం భావిస్తున్నాం. ప్రతి పంచాయితీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ప్రస్తుతం వన్ క్లాస్ – వన్ టీచర్ ఉన్న పాఠశాలలు కేవలం1400 మాత్రమే ఉన్నాయి. సంస్కరణల తర్వాత 10వేలకు పెరుగుతాయి. మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలుకరిక్యులమ్ మార్పుల్లో ముఖ్యంగా మహిళల పట్ల గౌరవం పెంచేలా చర్యలు చేపడుతున్నాం. 1,2 తరగతుల టెక్స్ట్ బుక్స్ లో ఇంటిపనుల ఫోటోల్లో మహిళలు, పురుషులు చెరిసగం ఉండేలా చేశాం. అన్నిపనుల్లో సమానమనే భావన రావాల్సి ఉంది. సినిమాల్లో కూడా ఇటువంటి మార్పు రావాలి. గాజులు తొడుక్కున్నారా, చీరకట్టుకున్నారా అనే మాటలు పోవాలి. గతంలో మంత్రులు కూడా చిన్నచూపుతో మాట్లాడారు. అటువంటివి పోతేనే సమాజంలో మార్పు వస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియం వచ్చింది. ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నాం. టెక్స్ట్ బుక్స్ లో కూడా ఇంగ్లీషు, తెలుగు రెండూ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎయిడెడ్ వ్యవస్థ గందరగోళంగా ఉంది. దీనికి శాశ్వతమైన పరిష్కారం తేవాలని భావిస్తున్నాం. ఇందుకు ప్రత్యేక పాలసీ రూపొందిస్తున్నాం. ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తెస్తాంఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేసి రాబోయే మూడేళ్లలో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి పరిచయం చేస్తాం. టీచర్ ట్రైనింగ్ కు వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూట్ అమరావతిలో పెట్టాలని భావిస్తున్నాం. దీనిపై మంత్రి నారాయణతో చర్చించాం. ఇతర రాష్ట్రాలు, దేశాలనుంచి ఇక్కడకు ట్రైనింగ్ తీసుకునేలా ప్రతిష్ఠాత్మకమైన సంస్థను ఏర్పాటుచేస్తాం. సంస్కరణల అమలును ఈ ఏడాది జూన్ కల్లా పూర్తిచేస్తాం. నైతిక విలువలతో కూడిన విద్యావిధానానికి శ్రీకారం చుట్టబోతున్నాం. ఇందుకోసం ప్రముఖ ఆధ్యాత్మకవేత్త చాగంటి కోటేశ్వరరావు గారి నేతృత్వంలో నైతికతపై పాఠ్యాంశాలు తయారవుతున్నాయి. లింగసమానత్వంపై కూడా పాఠ్యాంశాలు రూపొందిస్తున్నాం. రాజ్యాంగ దినోత్సవం నాడు పిల్లలకు అర్థమయ్యేలా బాల రాజ్యాంగం తయారుచేసి అందించాలని నిర్ణయించాం. ఈ ఏడాది నుంచే అమలు చేస్తాం. వచ్చే నాలుగేళ్లు కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పై శ్రద్ధ పెట్టి, అందరి సహకారంతో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తేవాలనే కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు

**-ఈ నెల 12న ఫీజు పోరు నిర్వహించాలన్న సజ్జల**
**-అదే రోజున పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని ఆదేశం**
**-గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ జెండా ఎగరాలన్న సజ్జల**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-


వైసీపీ ముఖ్యనేతలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధినేత జగన్ నిర్ణయం మేరకు ఈ నెల 12న నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థులు, యువతను మోసగించిన కూటమి ప్రభుత్వంపై శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పార్టీ కేడర్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. అదే రోజున వైసీపీ ఆవిర్భావ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫీజు పోరు కార్యక్రమం సందర్భంగా వైసీపీ కేడర్ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందించాలని సజ్జల తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని... ఈ వేడుకల్లో మన పార్టీపై ప్రజాభిమానం ఏమాత్రం తగ్గలేదనేది వెల్లడవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉదయన్నే పూర్తి చేసుకుని... ఆ తర్వాత ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైసీపీ జెండా ఎగరాలని చెప్పారు.

శనివారం
మార్చి 08
2025

# ప్రజాభూమి

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

# మానూరు వారి మనం సేవా ఫౌండేషన్ ద్వారా భారత మహిళా శిరోమణి అవార్డు గ్రహీత లతను ప్రోత్సహిద్దాం








ప్రజాభూమి, ప్రతినిధి ఏలేశ్వరం

మానవసేవే మాధవసేవ అన్న సంకల్పంతో మనం సేవ ఫౌండేషన్ స్థాపించి ఎంతమందో పేదలకు మహిళలకు అండగా ఉంటూ కష్టంలో అప్పనహస్తం అందించి వారికి అండగా నిలిచిన మహా మనిషి మానూరి లతా. ఆమె ఎన్నో సేవా పురస్కారాలు ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు.



తనకొస్తున్న సంపాదనలో పది శాతం ప్రక్కన పెట్టి పలు సేవా కార్యక్రమాలకు ఆ ఆదాయాన్ని ఆమె ఖర్చు పెడుతున్నారు. ఈ కోణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె తో ముచ్చటించిన ప్రజా భూమితో ఆమె చేసిన అనేక సేవా విషయాలు వెల్లడించారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో నివాసం ఉంటుంన్న గొప్పింటి అమ్మాయి అయినా పేదింటి అబ్బాయిని వివాహం చేసుకొని తన లక్ష్యాన్ని ఎంచుకుంటూ మానవసేవే మాధవసేవ అనే భావంతో మనం సేవా ఫౌండేషన్ స్థాపించి తన భర్తతో కలిసి ఎంత మందికి అనేక విధాలుగా సహకరించి చేయూతనందించారు.

వివరాల్లోకి వెళ్తే కాకినాడ జిల్లా జగ్గంపేటకు చెందిన ఒక గొప్పింటి వారి కుటుంబానికి చెందిన కుమార్తె అయిన మానూరి లత మధ్యతరగతి కుటుంబానికి చెందిన మానూరి గంగరాజును ఆదర్శ వివాహం చేసుకున్నారు. తన గొప్పింటి గొప్పదనాన్ని మరచి తనకు నచ్చిన ఆదర్శ జీవితాన్ని ఎంచుకున్నారు. ఆమె తన కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ చేసుకుంటూ తన భర్త ఫోటో గ్రాఫర్ గా జీవనం ఎంచుకొని జీవిస్తున్నారు.

ఈ దశలో ప్రతి ఒక్కరూ తన దగ్గరికి రావడంతో తనతో స్నేహభావంతో మెలగడంతో వాళ్ల కుటుంబ సమస్యలను చెప్పుకోవడం విని ఆమె చలించి పోయారు. ఒక పత్రికలలో "రిక్షా యే గూడు గా కన్నీళ్లు తోడు " అనే కథనాన్ని తన కుమారుడు ప్రణీత్ చదివి తన అమ్మ అయిన లతా చెప్పి మనం కూడా పేదవారికి సహాయం చేద్దాం అని కుమార్డ్ ప్రేరేపించడంతో ఆమె భర్తతో కలిపి తన ఇద్దరు బిడ్డలతో ఆరోజే ప్రయాణం అయ్యి కాకినాడ వెళ్లి నూతన వస్త్రాలను కొనుక్కొని తెచ్చిఆమారన్నాడు పేదవారికి వాటిని పంచిపెట్టి వాటితో పాటు కొంత ఆర్థిక సహాయం కూడా చేసి ఆ రోజు నుండి మనం సేవా ఫౌండేషన్ నెలకొల్పిన మానవత్వం చాటుకున్న లత కుటుంబం . కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తుల సహకారంతో మనం సేవా ఫౌండేషన్ సంస్థని నెలకొల్పి పేదవారికి తనకు తోచిన సహాయం చేస్తూ ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు పుస్తకాలు ఆట వస్తువులు కొంతమంది వికలాంగులకు వినికిడి యంత్రాలు మూడు చక్రాల సైకిళ్లు అందించడం,అలాగే ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం తదితర అనేక కార్యక్రమాలు మనం సేవా ఫౌండేషన్ ద్వారా అందిస్తూ వచ్చారు. అంతేగాక 2024 సంవత్సరంలో వచ్చిన తుఫానులలో కి ప్రక్క మండలాల్లో ఉన్న రాజుపాలెంలో ఏలేరు అదనపు జలాలతో సర్వం కోల్పోయిన వారికి మనం కుటుంబ సభ్యులందరూ సహకారంతో నిత్యవసర వస్తువులు దుప్పట్లు చీరలు అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు మెంబర్ అయిన జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పేదలకు అందించడం ఆమె సేవా తత్పురుత్యానికి గొప్ప నిదర్శనం. తుఫాన్ బాధితులకు వారి కుమారులు దాచుకున్న డబ్బులను సైతం అప్పటి ఏలేశ్వరం ఎమ్మార్వో చేతుల మీదుగా ముఖ్య మంత్రి సహాయ నిధికి ఆమె అందజేశారు. అలాగే ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామానికి చెందిన ఒక యువకుడు విద్యుత్ షాక్ తో రెండు చేతులు కోల్పోయి శరీరమంతా కాలిపోవడంతో అతని కుటుంబానికి ఆర్థిక సాయం గా 20 వేల రూపాయలతో పాటుగా నిత్యవసర వస్తువులను వితరణగా అందజేశారు. ప్రపంచం మొత్తం గడగడలాడించిన కరోనా సమయం లో కూడా చాలామంది బాధితులకు లారీ డ్రైవర్లకు యాచకులకు మనం సేవ ఫౌండేషన్ కుటుంబ తో పాటు తన కుమారులు భర్త తో సహా ఆమె కూడా పాల్గొని ఆహారంతో పాటు ఔషధాలను అందించి బాధితుల లో వ ధైర్యాన్ని తైర్యాన్ని పెంచి సాహసోపేతంగా వారికి అండగా నిలిచారు. అలాగే రాజమండ్రి లో జరిగిన గత పుష్కరాలకు మనం సేవ ఫౌండేషన్ ద్వారా యాత్రికులకు అనేక విధాలుగా సేవలందించి మంచి గుర్తింపు పొంది ది బెస్ట్ సర్వీస్ అవార్డును ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మనం సేవ ఫౌండేషన్ ద్వారా ప్రజాహిత సేవలందిస్తున్న మానూరు లతను గుర్తించి మా సంస్థ ను సెన్సార్ బోర్డు సభ్యురాలు సినీనటి జీవిత రాజశేఖర్ చేతుల మీదుగా భారత మహిళా శిరోమణి అవార్డును కూడా అందుకున్నారు. తన ఈ సేవా




కార్యక్రమాలకు సిరిపురం గ్రామస్తులు తన భర్త మానూరి గంగరాజు స్నేహ బృందం తన కుటుంబ సభ్యులు సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తూనే ఉన్నానని మానూరి లత తనకు తాను తగ్గించుకుంటూ మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో తోటి మానవులకు పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో సేవారంగంలో దూసుకుపోతున్నారు. ఆమె దృక్పథానికి సాటి మనిషిగా మనమందరం కూడా ఆమెకు అండగా నిలవాలని కోరుకుందాం. భారత మహిళా శిరోమణి అవార్డు గ్రహీత అయిన మానూరి లత భర్త గంగరాజు కుమారులు చేస్తున్న ఈ సేవను మరింత ప్రోత్సహించేందుకు మన వంతు కృషి చేద్దామని ఆలోచన చేద్దాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానూరి లతను ఆమె భర్త గంగరాజును కుమారులనూ వారి కుటుంబాన్ని వారి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని వారికి మన వంతు సహాయం సహకారం చేయూతని అందిద్దాం....





అక్టోబర్,



## పన్నులు కట్టని వారి కుళాయి కనెక్షన్ తొలగించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



పన్నులు కట్టని వారి కుళాయి కనెక్షన్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఇంజనీరింగ్ విభాగం మస్టర్ ను పరిశీలించి అలాగే ఇంటి పన్ను నీటి పన్ను వసూళ్ల చేయుటకు ఫిటర్స్ లకు సూచనలు ఇచ్చారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ కొళాయి కనెక్షన్లు గమనించి వాటిని క్రమబద్ధించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే పాత బకాయిలను వసూలు చేయవలసిందిగా ఆదేశించారు. పన్నులు కట్టని వారి కుళాయి కనెక్షన్ తొలగించవలసిందిగా ఆదేశించారు.

## రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల వితరణ

ప్రజాభూమిపోరుమామిళ్ల:



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదింటి బిడ్డల చదువుకోసం హరిత ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కాశినాయన ఎంఈఓ నిర్మల, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ పేర్కొన్నారు. అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ ఫణిరాజ్ కుమార్ హరిత ఫౌండేషన్ ప్రతినిధులు దాదా పీర్,మహేష్ కుమార్, పరిమళ జ్యోతి ద్వారా పదివేల రూపాయలవిలువ చేసే గ్రంథాలయ పుస్తకాలను శుక్రవారంఎం.ఇ.ఓ. నిర్మల, హెచ్ఎం రవీంద్రబాబుల చేతుల మీదుగా రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇ ఓ నిర్మల మాట్లాడుతూ డాక్టర్ ఫణి రాజ్ కుమార్ హరితఫౌండేషన్ ద్వారా గత ఏడాది రెడ్డి కొట్టాల ప్రాథ%౫

## అమ్మ వై జన్మనిచ్చావే" అనే పాట విడుదల

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యా దీపం మూవీ నుంచి "అమ్మ వై జన్మనిచ్చావే" అనే పాట ను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ పాట అందరి మనసుల్ని ఆకట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లాల నికళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు బాల నారాయణ, తదితర అధ్యాపకులు, విద్యార్థులు ఆకాంక్షించారు. అనంతరం మూవీ డైరెక్టర్ ఎస్. కె ని అధ్యాపక బృందం దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యా దీపం సెకండ్ హీరో శ్రీపతి శ్రీనివాస్, విద్యా దీపం మూవీ ఎడిటర్ కె రవి తదితరులు పాల్గొన్నారు

## మనసంస్కృతి సేవా ట్రస్ట్ 3వ వార్షికోత్సవం..!

ప్రజా భూమి,చంద్రగిరి:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన సంస్కృతి సేవ ట్రస్ట్అద్వర్యం లో చంద్రగిరి లోని ప్రాంతీయప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహిళా సిబ్బందిని సన్మానించడం జరిగింది, పారిశుద్ధ్య కార్మికుల కు చీరలు మరియు స్వీట్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీలను పురాణకాలం నుండి గౌరవించే సంస్కృతి సాంప్రదాయ లు కలిగివున్నాం అని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం, సాధికారత కోసం అనేక రకాల పథకాలు పారిశ్రామిక రంగము లో, మహిళలకు చట్ట సభల్లో33% రిజర్వేషన్లు కల్పించి మహిళలకు అధిక ప్రాధాన్యత గౌరవం ఇవ్వటం జరిగింది. ఇటువంటి అవకాశాలను దేశం లోని అన్నివర్గాల మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామి దేశంగా నిలపటం కోసం అందరం కలిసి కృషి చేయాలన్నారు .పై కార్యక్రమంలో చంద్రగిరి గ్రామ సర్పంచ్ రూపా రామమూర్తి ,హాస్పిటల్ సూపర్ డెంట్ డా. అరుణ, బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటముని, బీజేపీ చంద్రగిరి మండల అధ్యక్షుడు పురుషోత్తమ రెడ్డి, ఇందు శేఖర్ ,ట్రస్ట్ సభ్యులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జయరాము జెరిపిటి,ట్రస్ట్ సభ్యురాలు కాయం తేజోవతిమరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం

### -మహిళామణులకు ఎంపీపీ గంగాదేవి ఆదర్శం

### -భర్త చల్లా వెంకట నారాయణ చొరవ తో గృహిణి నుంచి ఎంపీపీ వరకు

ప్రజాభూమి ,వేముల



నేటి మహిళా మణులకు మండలాధ్యక్షురాలు చల్లా గంగాదేవి ఆదర్శంగా నిలుస్తోంది.విద్యా లేకపోయినా స్వశక్తితో ఉన్నత స్థాయికి చేరుకున్న వారిలో చల్లా గంగాదేవి కూడా ఒకరు. చిన్ననాటి నుంచి కష్టాలను గుర్తించిన ఆమె జీవితంలో ఆదర్శంగా నిలవాలన్న ఆశయం ఆమెలో బలపడింది, భర్త చల్లా వెంకట నారాయణ ప్రజాసేవ కి తోడు కాలం కలిసి రావడం , రాజకీయాల్లో ఆమెను ప్రోత్సహించండం తో సాధారణ గృహిణి నుంచి మండల అధ్యక్షురాలు వరకు ఎదిగిన తీరు నేటి సమాజం లో ఎందరో మహిళ మనులకు చల్లా గంగాదేవి ఆదర్శం. ఈ క్రమంలో భర్త ప్రజా సేవ ,సామాజిక సేవ,సొంత ఖర్చులతో అభివృద్ధి కి తోడు కాలం కలిసి రావడంతో మండల అధ్యక్ష పదవి ఆమెను వరించింది. ఈ క్రమంలో సామాజిక సేవలపై దృష్టి సారించారు,మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ కి తోడు ఆమె వారిని ఆదర్శంగా చేసుకొని సేవల అందించడంలో సఫలీకృతులయ్యారు. పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కీ శే కునపురి పాలేటమ్మ ,గంగన్న దంపతుల మూడో కుమార్తె గంగాదేవికి వేముల మండలం , గ్రామ పంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లికి చెందిన చల్లా వెంకటనారాయణతో వివాహమైంది.వివాహం అనంతరం వారి ఇరువురు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాలక్రమేణా చల్లా వెంకటనారాయణ వారి తండ్రి వేముల మాజీ సర్పంచ్ కీ శే చల్లా పెద్ద వెంకటయ్య అడుగు జాడల్లో నడుస్తూ,ఆమె మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాల్లో రాలించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. యురేనియం ప్రాజెక్టు ప్రాంత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనవంతు చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు,సొంత నిధులతో పలు సేవ కార్యక్రమాలు చేపట్టాం అని,రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని, మండలం ను ఎంతో అభివృద్ధి చేశాం అని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల కు తాను,తమ కుటుంబం రుణపడి ఉంటుంది అని అన్నారు.

# వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత ఈశ్వర్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు..!

### -నివాళులు అర్పించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన

### -పాడె మోసిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గ్రామానికి చేరుకుని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు జరిగేంత వరకు అక్కడే వున్న చెవిరెడ్డి స్మశాన వాటిక వరకు పాడె మోశారు. ఆ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈశ్వర్‌రెడ్డి మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్థానిక ప్రజలకు తీరని లోటన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవ చేసే ఈశ్వర్‌రెడ్డి మరణించారని తెలుసుకున్న చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. రాఘవరెడ్డి పౌల్ట్రీ ఫామ్స్ అధినేతగా పరిచయమైన ఈశ్వర్‌రెడ్డి మృతికి కోళ్లపరిశ్రమకు చెందిన వ్యాపారులు సంతాపం వ్యక్తం చేశారు. రామచంద్రాపురం మండలం నుంచి పార్టీలకు అతీతంగా పలువురు నేతలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఇసుక గ్రావెల్ అక్రమార్కులు పైఉక్కు పాదం:ఆర్డీవో రామ్మోహన్...!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండల పరిధిలో ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతుందని పత్రికలలో, చానల్స్ లో వస్తున్న వార్త లకుస్పందించిన ఆర్డిఓ రామ్ మోహన్ చంద్రగిరి తహసిల్దార్ కార్యాలయంనుసందర్శించి అధికారులు మరియు వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రగిరిలో పర్మిషన్ లేకుండాఅక్రమంగా ఇసుక, గ్రావెల్ తరలిస్తుంటే తక్షణమే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. చంద్రగిరిలో ఇకపై పర్మిషన్ లేకుండా ఇసుక , గ్రావెల్ అక్రమంగా తరలించకుండా ఉండేందుకు డైలీ టాక్స్ స్పోర్ట్స్ టీమ్ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇంటి నిర్మాణాలకు ఇసుకకావలసినవారు యంత్రాలతో కాకుండా సొంతంగాఇసుక తోలుకోవచ్చు మన్నారు.అదేవిధంగా ప్రభుత్వభూములు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలని అధికారులకు వీఆర్వోలకుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు దివాకర్, మహేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సిడిపిఓ వేధింపులకు గురి ఆత్మహత్య చేసుకున్న అంగన్వాడి టీచర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కాశినాయన మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గురుదేవినీ పోరుమామిళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇన్చార్జి సిడిపిఓ వేధింపులు ఘోరాతి ఘోరం గా ఆమె మానసికంగా కృంగిపోయి తట్టు చేస్తే ఆ బాధను తట్టుకోలేక మానసికంగా ఆలోచించి ఆలోచించి వాస్మాలు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని ఆమె పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడతో సిఐటియం జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ సిఐటి నాయకులు మహిళా సంఘం నాయకులు పరామర్శించడం జరిగిందని వారుఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ పోరుమామిళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్వైజర్ గా పని చేస్తున్నటువంటి లక్ష్మీదేవి శంకరం వాసి సిడిపిఓగా ఆమెకు బాధ్యతలు ఇచ్చి గత మూడు సంవత్సరాలు అయింది సూపర్వైజర్ గా ఉండి సిడిపిఓగా వచ్చిన లక్ష్మీదేవి అంగన్వాడీ టీచర్లను ప్రతి ఒక్కరిని వేధింపులు గురి చేస్తూ తమ కబంధహస్తాల్లో ఉంచుకొని భయభ్రాంతులను చేస్తున్నటువంటి ఇన్చార్జి సిడిపిఓ లక్ష్మీదేవిని వారు మండిపడ్డారు

శుక్రవారం చూస్తే ఎవరైతే గురుదేవి అనే అంగన్వాడీ టీచర్ ను మానసికంగా తిట్ల పురాణముతో మాటికిమాటికి ఆమెను గురిచేస్తూ ఆమె పైన టార్చర్ చేస్తూ ఆమె మానసికంగా కృంగిపోయే దానికి చేయడం కారణం ఏమంటే నాడు నేడు పనులలో కమీషన్లు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఇవ్వకపోతే మానసికంగా టీచర్గా నువ్వు ఆ పని చేయలేదు ఈ పని చేయలేదనీ భయాందోళన చేయడం జరుగుతుందని వారు అన్నారు ఇప్పటికే నాడు నేడు పనులు కాసినాయన మండలం మొత్తం తనకబంద హస్తాల ఉంచుకొని లక్షలాది రూపాయలు ఆమె కమిషన్ ద్వారా తినడం జరిగిందని వారు అన్నారు ఈ సందర్భంగా వారు అన్నారు ఇంకుడు గుంతలో సొంతంగానే కాంట్రాక్టర్ అవతారం ఎత్తి మొత్తం డబ్బుంతా స్వాహా చేసిందని వారన్నారు ఇంకుడు గుంతలు కాంట్రాక్టర్ ఎవరో తెలియదు సొంతంగా సిడిపిఓ కాంట్రాక్టర్ అవతారం ఎత్తిందని వారు అన్నారు నాడు నేడు సంబంధించినటువంటి అంగన్వాడి భవనములు కాశి నాయన మండలంలో 10 భవనాల మంజూరు అయితే ఒక్క భవనానికి 14 లక్షలు గ్రాంట్ ప్రభుత్వం ఇస్తే ఈ 14 లక్ష ల్లోఏ లోలోపల అంగన్వాడీ టీచర్లను భయభ్రాంతులను పెడుతూ అంగన్వాడి టీచర్లను వారి పనులు మీద తప్పులు చూపిస్తూఏదో ఒక తప్పును పెద్దదిగా చూపిస్తూ నాడు ...నేడు .పనుల్లో డబ్బులు లాగడం సిడి పిఓకు నిదర్శనమని వారు అన్నారు ఇప్పటికే ఆన్లైన్లో వస్తున్నటువంటి కిట్లు కూడా ప్రతి సెంటర్కు ఒక్కొక్కటి తక్కువగాను రెండు తక్కువగాను ఇస్తున్నటువంటి వైనం అని వారు అన్నారు అంగన్వాడీ టీచర్ నోరు అడిగే నోరు జారి అడిగితే అంగన్వాడీ పైన టీచర్ల పైన నోరు దురుసుగా దురుసుతో మాట్లాడి మాట్లాడుతూ వాళ్లపైన తప్పులు చూపిస్తూ భయభ్రాంతులను చేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్యనని వారు అన్నారు ఇలాంటి ఒక కిట్టు విలువ వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలు అవుతుందని వారు అన్నారు కాంట్రాక్టులు ఎవరో తెలియదు మొత్తం బినామీ కాంట్రాక్టర్ గా తనే అవతారం ఎత్తించి దనీ ఇవన్నీ కూడా ఈ ప్రాజెక్టులో గందరగోళంగా మొత్తం డబ్బులు గుంజు ఉందని వారు అన్నారు కొంతమంది అంగన్వాడీ టీచర్లు ఆరోగ్యంగా బాగలేని టైంలో వాళ్ల దగ్గర కూడా డబ్బులు లాగడం దుర్మార్గమని అన్నారు కొన్ని సెంటర్లల్లో అనివారి కారణాలవల్ల ఆరోగ్య రూపంగా నెలలుతరబడి రాకపోతే , వారిపై పై అధికారులకు తెలిపి ఉద్యోగం నుండి తొలగించాలి కానీ వారితో లాలుచిగా 10000నుండి 20000 డబ్బులు తీసుకోవడం దుర్మార్గమన్నారు వెంటనే కలెక్టర్ పిడి సిడిపిఓ పైన లోతుగా సర్వే చేపించి సిడిపిఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని తీసుకున్న డబ్బును రికవరీ కూడా చేయాలని వారి డిమాండ్ చేశారు సిడిపిఓ ఆఫీసు రోడ్డుకు దగ్గరగా ఉండాల కానీ సిడిపిఓ ఆఫీస్ రోడ్డుకి అర కిలోమీటర్ దూరంలో గృహనీలు గృహాలు సంబంధించినటువంటి ఇండ్లలో సిడిపిఓ ఆఫీస్ ఏ విధంగా పెట్టారో ఒకసారి ఆలోచించమని కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నాం వెంటనే సిడిపిఓ ఆఫీస్ ను ప్రభుత్వము సంబంధించినటువంటి ఆఫీసుల దగ్గర ఉంచాలని వారు అన్నారు ఈ విషయాన్ని కలెక్టర్ గట్టిగా పరిశీలించి పోరుమామిళ్ల ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లకు న్యాయం చేయాలని గురుదేవి లాంటి టీచర్లను న్యాయం చేయాలని వారు మరీ మరీ ఆవేదన వ్యక్తపరిచారు

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాసులు, రవి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియా బేగం, కమిటీ సభ్యులు ఓబులమ్మ, ఎల్లమ్మ, సానే శ్రీనివాసులు, సిఐటి నాయకత్వం మహిళా సంఘం నాయకత్వం గురుదేవిని పరామర్శించడం పాల్గొనడం జరిగిందని వారు అన్నారు.

## మహిళల మహోన్నతంగా రాణించాలి

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు మహోన్నతంగా రాణించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, సిడిపిఓ శాంతి పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం మండలం పూలకుంట ఐసీడీఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సృష్టికి మూలం అని పేర్కొన్నారు. మహిళలు మరింత అభివృద్ధి చెంది మహోన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్రయమంలో ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ కుమార్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మనబడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మీ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమైక్యతతో స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంకు సాధిద్దాం

### -పరిశుభ్రతోనే పురంకు ప్రత్యేక గుర్తింపు

### -అధికారుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి,హిందూపురం టౌన్



సినీనటులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిత్యం వహిస్తున్న హిందూపురం పట్టణానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉన్నత స్థానం, ప్రత్యే క గుర్తింపు సాధించేందుకు పట్టణ ప్రజలతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలిసి కట్టుగా కృషి చేయాలని మున్సిపల్ కమి షనర్ సంఘం శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. హిందూపురం పట్టణంలో పచ్చదనం, పారిశుద్ధ్యం, స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాం కు సాధించేందుకు చేయాల్సిన ప్రణాళికలపై కమిషనర్ శుక్రవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలో పచ్చదనం, పరిశుభ్రత పెంచడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాలను వదిలి పెట్టి పనులు చేస్తున్నారన్నారని అభినందించారు. పట్టణ శుభ్రతకు, పచ్చదనం పెంపొందించేందుకు పెద్ద పీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలో అక్కడక్కడ మురుగు నీటి కాలువలు లీక్ అవుతున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య కార్యదర్శులతో పరిశీలన చేయించి, వాటికి మరమ్మత్తులు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి అందించి సహకరించాలన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబిలతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అదే విధంగా మున్సిపల్ ఆరోగ్య అధికారి పట్టణంలో ఉన్న నాలుగు డివిజన్ లో ప్రతి రోజు ఉదయం హాజరును పరిశీలన చేసి, హాజరుకు రాని పారిశుద్ధ్య కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే షోకాజ్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుదని హెచ్చరించారు. సిబ్బంది సౌకర్యార్థం వైర్ లెస్ సెట్లను తెప్పించడం జరిగిందని, ముఖ్యంగా పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహించే అందరికి ఈ సెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పారిశుద్ధ్య పర్యవేక్షణ నిత్యం ఉంటుందన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, స్వ చ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆరోగ్య అధికారి శోభన్ రెడ్డి, ఎఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన సాగుతున్న చౌక బియ్యం పంపిణీ

### ఏడో తేదీ గడిచిన రేషన్ బియ్యం ఎక్కడ అంటున్న స్థానిక ప్రజలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



నత్తనడకన సాగుతున్న చౌక బియ్యం పంపిణీ, ఏడో తేదీ గడిచిన రేషన్ బియ్యం ఎక్కడ అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం నత్తనడకగా సాగుతుందా అంటే అవుననే చెప్పుకోవాలి అంటున్నారు స్థానిక ప్రజలు.ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలో ఉన్న ప్రజా పంపిణీ వస్తువులు ఒకటైతే, ప్రజలకు పంపిణీ చేసేది మరొకటని ప్రజలు విమర్శిస్తున్నారు. రేషన్ పంపిణీలో ఒక నెల రేషన్ బియ్యం కంది బేడలు ఇస్తే మరో నెలలో రేషన్ బియ్యం చక్కెర మాత్రమే అందిస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నించిన ప్రజలకు అవి కూడా మీ పేరు పై రాలేదు మీ వేలిముద్ర పడట్లేదు అని రేషన్ డీలర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయంపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాలి స్థానిక ప్రజానీకం అంటున్నారు.

# 14వ తేదీ నుండి శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి జాతర

ప్రజాభూమి,బుట్టాయిగూడెం



మండలంలోని కామవరం పంచాయతీలో దట్టమైనటువంటి ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా ఈనెల 14 15 16 తేదీలలో నిర్వహించాలని శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి ఆలయ కమిటీ, కోర్స వారిగూడెం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ రాములు నాయక్ ను శుక్రవారం ఆహ్వానించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ రాములు నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఏ అని సూచించారు. జాతర నిర్వహణకు గుడి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారుల సహకారం కూడా తీసుకుని ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని గుడి కమిటీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా గంగరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోర్సా కన్నప్ప రాజు, గుజ్జు రామారావు, మడివి బుజ్జి, బొల్లి విశ్వనాథం, కచ్చుల రామిరెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు యు. యేసుబాబు తదితరులు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాముల నాయక్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# రవన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ప్రజాభూమి బుట్టాయగూడెం




ఐక్య పోరాటాలతోనే సమ సమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన రవన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పిలుపునిచ్చింది. జంగారెడ్డిగూడెంలో ఈనెల 9వ తేదీ ఆదివారం జరిగే రవన్న వర్ధంతి సందర్భంగా జరగనున్న ప్రదర్శన, బహిరంగ సభలకు న్యూ డెమోక్రసీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి. అజ్ఞాత సూర్యుడు గోదావరి లోయ ప్రతిఘటన యోధుడు పశ్చిమ ఏజెన్సీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెంలో జరుగు బహిరంగ సభ, ప్రదర్శనలకు వేలాదిగా తరలించేందుకు కృషిలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రేణులు పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లోని గ్రామాలలో విస్తృతమైన ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుట్టాయిగూడెం మండలం వాడపల్లి కాలనీలో శుక్రవారం జరిగిన సమావేశంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం, ఏఐకేఎంఎస్ నాయకుడు కారం రాఘవ లు మాట్లాడుతూ పశ్చిమ ఏజెన్సీలో విప్లవోద్యమం బలోపేతం చేయడం కోసం కీలక పాత్ర వహించిన రవన్న తొమ్మిదవ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు పీడిత వర్గాల ప్రజలు విశాల ఐక్య పోరాటాల వల్ల సమ సమాజం స్థాపించబడుతుంది. ఆశయంతో పోరాటం చేసిన రవన్న ఆశయం కోసం మన అందరం కృషి చేయాలని ప్రదర్శన బహిరంగ సభలకు అధిక సంఖ్యలో ప్రజల హాజరుకావాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బన్నే వినోద్, గుజ్జు రమేష్, ధర్ముల వెంకటేష్, డి.అర్జున్, ఊకే వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న పామాయిల్ తోట అగ్నికి ఆహుతి





ప్రజాభూమి, జీలుగుమిల్లి

అటవీ ప్రాంతానికి అనుకుని ఉన్న పామాయిల్ తోట అగ్నికి ఆహుతి అయిం దని జీలుగుమిల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ చెప్పారు.ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పాకలగూడెం గ్రామంలోని సరియం ముత్యాలరావుకు చెందిన పామాయిల్ తోటలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమీప అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు గాలికి వ్యాపించి, ఐదు ఎకరాల తోటను పూర్తిగా దగ్ధం చేశాయి. సమాచారం అందుకున్న జీలుగుమిల్లి ఎస్సై పి. నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని, గ్రామస్తుల సహాయంతో మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో స్థానికులే మంటలను అదుపు చేసేందుకు సహాయపడ్డారు. ఈ ఘటనలో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తూ ఎవరూ ప్రాణ నష్టం చెందలేదు. అప్రమత్తంగా ఉండాలని, అడవులకు సమీపంలో మంటలు వేయేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ఘటనా స్థలంలో భారీగా పొగలు వ్యాపించడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది. నష్టపోయిన రైతుకు సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# గిరిజనులు ఉత్పత్తి చేసిన ఔషధాలకు ప్రపంచ స్థాయి గుర్తింపుకు కృషి

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.



గిరిజనులు సంప్రదాయ రీతిలో ఉత్పత్తి చేసిన ఔషధాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. విజయనగరంలో జరిగిన జాతీయస్థాయి గిరిజన ఔషధాలపై సమావేశం ఏర్పాటు గురించి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టమణిని ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్ చైర్మన్ డాక్టర్ సేవక్ విజయ్ తో పాటు కలసి చర్చించారు.

ఈ సమావేశంలో గిరిజనుల ద్వారా ఉత్పత్తి చేయు అన్ని రకాల ఔషధాలను అభివృద్ధి చేసి ప్రపంచం నలుమూలల విస్తరించేలా గిరిజనులకు సహకరించాలని కోరారు. దానికి కావలసిన ప్రణాళికలు, వ్యాపార అవకాశాలు, వేదిక రూపొందించుకునేందుకు వీలుగా జాతీయ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడానికి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సహాయం కోరారు. దీనిపై వైస్ ఛాన్సలర్ టివి.కట్టిమణి స్పందిస్తూ, దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తానని తెలిపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణ రావు, బౌ అండ్ యారో సంస్థ వైస్ చైర్మన్ శబరిస్, సెక్రటరీ మణికంత పాల్గొన్నారు

# అగ్ని బాధితులకు ఏఎస్‌డిఎస్ కిట్ల పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని రామవరం పంచాయతీ, రామవరం గ్రామముకు చెందిన సోలా నరసింహారావు, సోలా బుల్లెమ్మ లకు చేసిన రెండు ఇల్లులు ఎవరు లేని సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇంట్లో అవసరమైన సామాగ్రి మరియు నగదు పూర్తిగా కాలి పోవటం జరిగింది. ఈ రెండు కుటుంబాలకు ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ నుండి 7000/- విలువ గల నిత్యవసర సరుకులు, 20 కేజీల బియ్యం, 8 కేజీల సెనగలు, 8 కేజీల కందిపప్పు, రగ్గులు, మ్యాట్లు, బట్టలు బాధితులకు అందించారు. ఈ సహకారం అందుకున్న బాధితులు, స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ %డ% డైరెక్టర్ ఉండవల్లి గాంధీ బాబు కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అగ్నికి ఆహుతైన పామాయిల్ తోట రైతను ఆదుకుంటాం పోలవరం ఎమ్మెల్యే - బాలరాజు

## మార్చి ఎండలు మే ఎండలను తలపిస్తున్నాయి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



రోజురోజుకు ఎండ తీవ్రత పెరిగిందని మే ఎండలను మార్చిలోని చూపిస్తున్నాయని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. మండలంలోని రౌతు గూడెం పంచాయతీలో గల పాకల గూడెం రైతు పామాయిల్ తోట దగ్గాన్ని ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం అతని ఇంటి వద్ద ఆయన పరామర్శిం చారు. ముందుగా రాచనగూడం పరిధిలో గల అటవీ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. ఈ అటవీ ప్రాంతం రా చిన్న గూడెం రెడ్డి గడప వరం పరిధిలోగల అడవిలో చెలరేగిన మంటలు పాకల గూడూర్ వరకు వ్యాపించి పాకల గూడెం రైతు పామాయిల్ తోటను ఆహుతి చేసిందని, ప్రకృతి చేసిన లోటును ఎవరు పోర్చలేరని, అయినప్పటికీ తమ ప్రభుత్వంలో కూటమి ఆధ్వర్యంలో ఆదుకోవడానికి గల అవకాశాలను పరిశీలన చేపిస్తున్నట్లు చెప్పారు. రైతును అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. అటవీ ప్రాంతంలో వెదురు పూర్తిగా దగ్ధమైపోయిందని ఆయన అన్నారు. రానున్న వేసవి కాలంలో ఎండలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. పంట నష్టాలను స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు, ఉద్యానవన శాఖ అధికారులతో కూడా పాల్గొనాలని ఆదేశించినట్లు చెప్పారు. త్వరితగతిన రైతులను ఆదుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పామాయిల్ తోట చేతికి రావడానికి కనీసం రెండు సంవత్సరాలు పైన పడుతుందని ఆయన అన్నారు. జీలుగుమిల్లి మండలంలో ప్రధాన కేంద్రం ఏర్పాటు చేసి ఫైర్ ఇంజన్ కూడా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి లేకుంటే భారీ ఎత్తున ఆందోళనలో కొనసాగిస్తాం: ప్రజాపందా

ప్రజాభూమి ,వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో పలు గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని లేకుంటే భారీ ఆందోళనలు చేసేందుకు సిపిఐ ఎంఎల్ మాస్లైన్ ప్రజా పందా సిద్ధంగా ఉందని ఆ పార్టీ నాయకులు ఓ ప్రకటనలు హెచ్చరించారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల స్థాయి ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం. శుక్రవారం కొర్రాజుల గూడెంలోపార్టీ జిల్లా నాయకులు కట్టం వీరా స్వామి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ, వేలేరుపాడు మండలంలో గ్రామాలలో అనేక సంవత్సరాల నుండి ఉన్న మంచినీటి సమస్యనుపరిష్కరించ లేదని, జిల్లాస్థాయి మండల అధికారులకు విన్నవించి పట్టించుకోని పరిస్థితి.గత వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్‌ల అధికారా లను లాగేసుకొని, మంచి నీరు మౌలిక సమస్యలు పరిస్క రించ కుండా అన్యాయం చేసిన దని, పెద వాగుప్రాజెక్టు కట్టతెగిపోయి భూ ఘర్భ జలాలు ఇంకి పోయి ప్రజలకు మంచినీరు, పశువులకు నీళ్లు దొరకని పరిస్థితి. ఈ సమస్యనుయుద్ధ ప్రాతిపదికన, జిల్లా పరిషత్, ఐటిడిఏ, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు నిధులను కేటాయించి గ్రామాలకు మంచినీరు అందించాలని, లేని ఎడల వందల మందితోపెద్ద ఎత్తున సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ఆధ్వర్యం లో ధర్నాలు, ఆందోనలుకార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ డివిజన్ మండల నాయకులు మున్ని, వెంకట రాముడు, రాజులు,. రమాదేవి, రమేష్,. ధర్మరాజు, సురేష్, సీతయ్య,భీమయ్య పాల్గొన్నారు.

# రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల వితరణ

ప్రజాభూమిపోరుమామిళ్ల:



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదింటి బిడ్డల చదువుకోసం హరిత ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కాశినాయన ఎంఈఓ నిర్మల, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ పేర్కొన్నారు. అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ ఫణిరాజ్ కుమార్ హరిత ఫౌండేషన్ ప్రతినిధులు దాదా పీర్,మహేష్ కుమార్, పరిమళ జ్యోతి ద్వారా పదివేల రూపాయలవిలువ చేసే గ్రంథాలయ పుస్తకాలను శుక్రవారంఎం.ఇ.ఓ. నిర్మల, హెచ్ఎం రవీంద్రబాబుల చేతుల మీదుగా రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇ ఓ నిర్మల మాట్లాడుతూ డాక్టర్ ఫణి రాజ్ కుమార్ హరితఫౌండేషన్ ద్వారా గత ఏడాది రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు 50000 రూపాయల విలువ చేసే మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ఏడాది కూడా ఈ పాఠశాలకు పదివేల రూపాయలతో కథల పుస్తకాలతో పాటు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు అందజేయడం హర్షణీయమ న్నారు. కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి హరిత ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమంటూ కొనియాడారు. సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ్ కుమార్ ఇక్కడి యానాదులకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. గత ఏడాది రెడ్డి కొట్టాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులను, వారిని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారన్నారు. అమెరికా నుండి డాక్టర్ ఫణి రాజ్ కుమార్ ఓ సందేశమిస్తూ... విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకొని గ్రంథాలయ పుస్తకాలను చదివి విజ్ఞానవంతులై అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. పుస్తక పఠనంతోనే విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుంటారన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు హరిత ఫౌండేషన్ ద్వారా తన వంతు సహాయ సహకారాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, ఉపాధ్యాయులు దాదా పీర్,వాకాచంద్రశేఖర్, విజయలక్ష్మి,పరిమళ జ్యోతి, సురేష్ కుమార్,మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు పేటలో జన ఔషధ మందుల షాపు నూతన ప్రారంభం

### డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు ఔషధ నియంత్రణ అధికారిణి మాధవి

ప్రజా భూమి,కడప సిటీ :




శుక్రవారం కడప పట్టణంలోని నాగరాజు పేట నందు ప్రధాన మంత్రి జన ఔషధ మందుల షాపును కడప డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే నాగరాజు,ఔషధ తని ఖీ అధికారిణి మాధవి కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ మందుల షాపు నందు ఏడవ జన ఔషధ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ జనరిక్ మందులు బ్రాండెడ్ కం పెనీ మందులతో సమానమైన నాణ్యతను,పనితనాన్ని కలిగి ఉంటాయని తెలియజేశారు.జ నరిక్ మందులు సౌక ధరలలో లభిస్తాయని కాబట్టి,అవి నాసి రకమైన మందులని జనాలలో అపోహ ఉంది అది ఎంత మా త్రమూ నిజం కాదు.ప్రజలకు త క్కువ ధరలో నాణ్యమైన మం దులు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రధానమం త్రి జన ఔషధీ కేంద్రాలనుఏర్పా టు చేశారు.ఈ జన ఔషధీ కేం ద్రాలలో లభించే మందులు బ యట దొరికే బ్రాండెడ్ మందు ల కంటే 50 పర్సెంట్ నుంచి ఎయిటీ పర్సెంట్ వరకు తక్కు వ ధరలకు లభిస్తాయి. ప్రధాన మంత్రి జన ఔషధీ ప్రాజెక్టు కిం ద జన ఔషధీ సంఘం అనే మొబైల్ యాప్, గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నందు అందుబా టులో ఉందని, ఈ మొబైల్ అ ప్లికేషన్ ద్వారా మనకు అవసరమైన ఔషధాల ధర,లభ్యత, మన సమీప జన ఔషధీ కేంద్రం గురించిన సమాచారాన్ని ఎ ప్పుడైనా ఎక్కడైనా పొందవ చ్చు అని తెలిపారు. ఈ జన ఔషధీ కేంద్రాలలోమధుమేహం,రక్తపోటు,గ్యాస్ట్రో మొదలైన అన్ని ప్రధాన విభాగాల ఔషధా లు అందుబాటులో ఉంటాయ ని తెలియజేశారు. జన ఔషధీ కేంద్రాలు తెరవడానికి దరఖా స్తు చేసుకోవలసిన వారు వె బ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ ప్రధాన మంత్రి జన ఔషధీ ప్రారంభోత్స వ కార్యక్రమంలోడాక్టర్ వరుణ్, డాక్టర్ఉభేదుల్లా ఎప్పుడుమాలజిస్ట్ కాజా మొహిద్దిన్,ఏ ఎం ఓ వెంకటరెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ,ఫార్మసీ సూపర్వైజ ర్ ఇంచార్జ్ శివప్రసాద్, నాగరా జు పేట ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం ఫార్మసీ ఆఫీసర్స్, సూప ర్వైజర్లు,ఏఎన్ఎమ్స్, ఆశాలు పాల్గొన్నారు.

# బిఎస్పీ కార్యకర్తల మహాసదస్సు ను జయప్రదం చేయండి -బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విజయవాడ నగరంలో ఈ నెల 10 వ తేదీన జరిగే బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తల మహాసదస్సు విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీరాములు కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యకర్తల మహాసదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిఎస్పీ అధినేత్రి మాయావతిచే నూతనంగా నియామకం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షతన జరిగే సదస్సులో బిఎస్పీ జాతీయ కోఆర్డినేటర్, ఎంపి (రాజ్యసభ) రాంజీ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే ఈ మహా సదస్సు కు కేంద్ర కోఆర్డినేటర్ బాలయ్య , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె.పూర్ణచంద్రరావు, కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే లక్కె రాజారావు , నూతనంగా నియామకమైన ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ శ్రీ బక్కా పరంజ్యోతి రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటార న్నారు. బిఎస్పీ ని బలోపేతం చేయడానికి జాతీయ, రాష్ట్ర నేతలు అభివృద్ధి చేయడానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, మహాసదస్సు లో చెప్పే విషయాలు పార్టీ ని ముందుకు నడపడం కోసం అమూల్యమైన సందేశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి మహాసదస్తులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి హరికుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్నూరు గంగప్ప, కార్యదర్శి స్టూడియో గంగాధర్,నాయకులు గంగాధరప్ప, మూర్తి,బాలు పాల్గొన్నారు.

# గిరిజనులు ఉత్పత్తి చేసిన ఔషధాలకు ప్రపంచ స్థాయి గుర్తింపుకు కృషి.

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.

గిరిజనులు సంప్రదాయ రీతిలో ఉత్పత్తి చేసిన ఔషధాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. విజయనగరంలో జరిగిన జాతీయస్థాయి గిరిజన ఔషధాలపై సమావేశం ఏర్పాటు గురించి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టమణిని ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్ చైర్మన్ డాక్టర్ సేవక్ విజయ్ తో పాటు కలసి చర్చించారు.ఈ సమావేశంలో గిరిజనుల ద్వారా ఉత్పత్తి చేయు అన్ని రకాల ఔషధాలను అభివృద్ధి చేసి ప్రపంచం నలుమూలల విస్తరించేలా గిరిజనులకు సహకరించాలని కోరారు. దానికి కావలసిన ప్రణాళికలు, వ్యాపార అవకాశాలు, వేదిక రూపొందించుకునేందుకు వీలుగా జాతీయ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడానికి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ



సహాయం కోరారు. దీనిపై వైస్ ఛాన్సలర్ టివి.కట్టిమణి స్పందిస్తూ, దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తానని తెలిపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణ రావు,బౌ అండ్ యారో సంస్థ వైస్ చైర్మన్ శబరిస్, సెక్రటరీ మణికంత పాల్గొన్నారు

## 2 కె- రన్ ను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు 1వ తేదీ నుండి కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరగచున్నాయి. ఈ కార్యక్రమాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహిం చుచు న్నారు. ఈ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కాకినాడ పట్టణంలో నాగమల్లి తోట నుండి భానుగుడి సెంటర్ వరకు 2 కిలో మీటర్లు పరుగు (2కె - రన్) ను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ. విజయకుమారి, అదనపు ఎస్పి ఏఆర్. శ్రీనివాస రావు, కాకినాడ ఏఎస్పీ, ఎస్డీపివో. మనీష్ దేవరాజ్ పాటిల్,ఏఆర్. డిఎస్పీ శ్రీ హరి, ట్రైనీ డీఎస్పీ కుమారి, సర్పవరం సిఐ పెద్దిరాజు, మహిళా పీఎస్ సీఐ. రామచంద్ర రావు, ట్రాఫిక్ సిఐ.డి. రామా రావు, ఏఆర్ ఆర్ఐ నరసింహ మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కాకినాడ, ఐసీడీఎస్ సిబ్బంది, శ్యాం ఇన్స్టిట్యూట్ విద్యార్థినులు, పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిపురం, పేరవరం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన... ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ నిధులు నుంచి సిరిపురం గ్రామంలోని సీసీ రోడ్ మరియు డ్రైన్ అది ఆంధ్ర కొలనీ లో కమ్యూనిటీ భవనం శంఖుస్థాపన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కాకినాడ జిల్లా ఎంపీపీ లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీపీ ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ 2 సాదే లోవరాజు గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు టీడీపీ నాయకులు ఓనుం మంగ టీడీపీ జిల్లా ఎస్ సి సెల్ కన్వీనర్ శివ భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జి లింగంపర్తి మాజీ సొసైటీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణ్ రావు మరియు సిరిపురం ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల నుంచి సిసి రోడ్లు మురుగు కాలువలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జి లింగంపర్తి మాజీ సొసైటీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు ఆర్డబ్ల్యూఎస్ జేఈ పేరవరం ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

ప్రజా భూమి కోటనందూరు.



కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరీ రాజు మార్గదర్శకంలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవ రావు పర్యవేక్షణలో కోటనందూరు ఎస్ఐ టీ. రామకృష్ణ మరియు వారి పోలీస్ సిబ్బంది అల్లిపూడి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం లో పి. కొట్టాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ శేఖర్ తమ వైద్య సిబ్బందితో హాజరై, బాలికలకు ఆరోగ్య సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత, భద్రత, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పించి, విద్యార్థినులకు ఆత్మరక్షణ, చట్ట పరమైన అవగాహనపై స్పష్టమైన వివరాలు అందించారు. పోలీస్ మరియు వైద్య శాఖల సమన్వయంతో బాలికలకు ఆరోగ్య సంరక్షణ, హక్కులు, భవిష్యత్తు అవకాశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ మాట్లాడుతూ, మహిళలు సమాజంలోని బలమైన శక్తి. వారి రక్షణ, అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలి. మీలోని ప్రతిభను వెలికితీసుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి మరియు ఉపాధ్యాయ సిబ్బంది, అల్లిపూడి మహిళా పోలీస్ లు ఎం భవాని, ఎన్ వేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం.

ప్రజా భూమి గండేపల్లి.



మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది మగవారికి దీటుగా ముందుకు సాగాలని మండల అధ్యక్షులు చలగళ్ల దొరబాబు తెలిపారు. రేపు అనగా 8వ తేదీ శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ముందు రోజు గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంపీపీ దొరబాబు మాట్లాడుతూ సృష్టికి మూల కారణం స్త్రీ అని, ఒక తల్లిగా ఒక భార్యగా ఒక సోదరిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ మగవారికి చేదోడువాదోడుగా ఉంటూ ఆదర్శమూర్తి మహిళలేనని తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉండాలని కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తూ అన్ని రంగాల్లోనూ మగవారికి దీటుగా పనిచేయాలని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని కోరారు. అనంతరం సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ మహిళలు సమాజానికి పట్టుకొమ్మలని, అన్ని రంగాల్లోనూ మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారని కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తూ మంచి ఓర్పుతో ఉండాలని తెలిపారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో పనిచేస్తున్న మహిళలందరికీ దుస్సాలు తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మద్దిపట్ల రామకృష్ణ, ఏవో చంద్రరావు, ఏపీవో గంగాభవాని, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, మండలంలోని మహిళా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుండి పీ-4 సర్వే

**పంటలకు అక్రమంగా నీరు వినియోగిస్తే చర్యలు**
**పరిశ్రమలను ఇబ్బంది పెట్టడం తగదు**
**కాకినాడ బీచ్ అభివృద్ధికి చర్యలు**
**జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి వెల్లడి**

ప్రజాభూమి, కాకినాడ

మార్చి 8వ తేదీ నుండి 18 వరకు పీ-4 పేరుతో ప్రభుత్వం సర్వే చేపట్టనుందని దీనికి ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా తమ వివరాలను వెల్లడించాలని ఈ సర్వే వల్ల వారికి అందుతున్న పథకాలు ఆగవని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అభయ మిచ్చారు. ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం అందించాలని ఆయన కోరారు. అలాగే తాళ్లరేవు, జగ్గంపేట, పిఠాపురం మండలాల్లో ఉన్న కాలువల్లో ఉన్న నీటిని మోటారుల ద్వారా అక్రమంగా వినియోగిస్తున్నంద ువల్ల శివారు భూములకు నీరు అందడం లేదని అందువల్ల అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యా లయంలోని వివేకా నంద హాలులో కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పీ-4 సర్వేను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వేకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారి నుంచి సమా చారం సేకరించి ఇంకా ఆయా కుటుంబాలకు ఏ అవసరమో ఉన్న వాటిని తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సహకరించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. అలాగే ల్యాండ్ కన్వెన్షన్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు 21 రోజులపాటు సమయం కోసం వేచి చూడాలని అలా కాకుండా వారు ఆయా అధికారులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అందువల్ల అవినీతి జరిగే ఆస్కారం ఉందని చెప్పారు. దీనికి సంబంధించి అవినీతికి పాల్పడిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడలో ఉన్న పరిశ్రమల యజమానులను లారీ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదం గురించి ఆయన స్పందించారు. కంపెనీలు వారికి ఇష్టానుసారంగా స్వేచ్ఛగా రవాణాను ఆయా లారీల ద్వారా చేసుకోవచ్చున్నారు. అధిక ధరలకు లారీలను వినియోగించినా కంపెనీలను ఇబ్బంది పెట్టినా వారిపై చర్యలు తప్పమన్నారు. కాకినాడ నుంచి మరే ఏ ప్రాంతానికి అయినా మరో ప్రాంతం నుండి కాకినాడకు వచ్చిన లారీలను రవాణా విషయంలో అడ్డుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాకినాడ బీచ్ను 3.5కోట్లతో మరింత అభివృద్ధి చేస్తున్నామని ఎటువంటి చెత్త ఆ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. చెత్త వేయడం కోసం ప్రత్యేకమైన చెత్త బుట్టలు ఏర్పాటు చేశామని అలా కాకుండా అక్కడ చెత్త వేస్తే 500 రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. జిల్లాలో ఎటువంటి అక్రమాలు జరిగినా తన వాట్సాప్ నెంబర్ 79933 32244కి లోకేషన్ ద్వారా తెలియజేయాలని కలెక్టర్ షాన్ మోహన్ ప్రజలను కోరారు.

## ఏలేశ్వరం ఆర్టిసి డిపో మేనేజర్ కార్మికులపై వేధింపులు ఆపాలి....అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**తక్షణమే డ్రైవర్ ఎస్వి రమణను ఆర్ అబ్బులను విధుల్లోకి తీసుకోవాలి...**
**ఆర్టీసీ డ్రైవర్లను తక్షణం విధులకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తాం..**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీనివాసరావు**
**రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాసరాజు**
**జోనల్ అధ్యక్ష కార్యదర్శులు డిఎంఆర్ రాజు ఏ రామారావు హెచ్చరిక.**







ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశం ఏలేశ్వరం ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రమణరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే.శ్రీనివాసరాజు, జోనల్ అధ్యక్షులు డిఎంఆర్ రాజు (జోన్ -2),జోనల్ కార్యదర్శి ఏ.రామారావు(జోన్-2)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఆర్టీసీ అధికారులు ఉద్యోగులకు విధిస్తున్న అన్యాయమైన, అక్రమ పనిస్మెంట్లను దుయ్యబట్టారు. ముఖ్యంగా ఏలేశ్వరం డిపో మేనేజర్ టిమ్ డ్రైవర్ ఎస్వీ రమణ ను, కాకినాడ డిపో మేనేజర్, టిమ్ డ్రైవర్ ఆర్ అబ్బులను, 1/2019 సర్కులర్ కు విరుద్ధంగా సస్పెండ్ చేయడం, విసి అండ్ ఎండి ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడం ఏమిటని, ఇంకా ఉద్యోగులు ఇతర డిపోలకు రిలీవింగ్ పేరుతో ఏకపక్షంగా పంపివేయడం, ఆర్టీసీ ఆదాయ వనరుగా ఉన్న డ్రైవర్, కండక్టర్లను ఈపీకే, కేఎంపిఎల్, పేరుతో వేధించడం, సర్కులర్ ఉన్న సిక్కులపై జీతాలు ఇవ్వక నిరాకరించడం, సర్కులర్ ప్రకారం మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వకపోవడం ఏమిటని, ఆర్టీసీ అధికారులు సిబ్బందిని మానసికంగా ఒత్తిడికి గురి చేయడం వలన చాలా మంది అనారోగ్యం పాలై చనిపోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు ఈ వేధింపులు ఆపాలని ముఖ్యంగా డ్రైవర్ ఎస్ వి రమణను, డ్రైవర్ ఆర్ అబ్బులు పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి,తక్షణమే డ్యూటీ లోకి తీసుకొని పక్షంలో ఈ ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకుంటుందని అవసరమైతే ప్రభుత్వం వద్దకు వెళ్లి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యదర్శి ఏవి రావు,ఏలేశ్వరం డిపో అధ్యక్షులు కే.కామేశ్వరరావు,కార్యదర్శి కే. త్రిమూర్తులు,కాకినాడ డిపో అధ్యక్షులు గోవిందు,కార్యదర్శి చక్రం,తుని డిపో అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు,కార్యదర్శి సాయిరాం, ఏలేశ్వరం, కాకినాడ,తుని డ్రైవర్లు,కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరులో మహిళా పోలీసులకు ఘనసత్కారాలు

ప్రజా భూమి కోటనందూరు





కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు ఆదేశాలతో, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు ఆధ్వర్యంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న 14 మంది గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు మహిళా పోలీస్లను ఎస్ఐ టీ. రామకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా పోలీసుల సేవలను ప్రశంసించారు. అలాగే, పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా హాజరై మహిళా పోలీసుల కృషిని గౌరవించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా అల్లిపూడి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించామని మరియు మహిళల రక్షణ, భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. మహిళా ఉద్యోగుల పట్ల గౌరవంతో 14 మంది గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు నలుగురు మహిళా పోలీసులు, మహిళా స్వీపర్ కు సన్మానం జరిపించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు లేనిదే ఏ కుటుంబం ముందుకు సాగదని, మహిళను గౌరవించే ఏ దేశమైనా సుభిక్షంగా ఉంటుందని, ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొణిదెల నాగబాబు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయం లో నాగబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కాయల మణికంఠ,పాలెం బాబిసాయి ఇతరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు మారిన పోలవరం నిర్వాసితుల బ్రతుకులు మారే పరిస్థితి లేదు

**( సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులి సంతోష్ కుమార్)**
**పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై మరోపోరు**
**ప్రభుత్వాలు మారిన నిర్వాసితుల పరిస్థితి మారడంలేదు**
**ప్రయారిటీ గ్రామాల్లో నిర్వాసితుల పరిస్థితి అయోమయం**
**మొదటి ముంపు 22 గ్రామాల్లో పూర్తి కాని ప్యాకేజీలు**

ప్రజాభూమి,వి.ఆర్.పురం



ప్రభుత్వాలు మారిన పోలవరం నిర్వాసితుల బ్రతుకులు మారే పరిస్థితి లేదని,నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని,దానిలో భాగంగానే ఈనెల 11 నుంచి ప్రజా చైతన్య యాత్రలు గ్రామ గ్రామాన నిర్వహిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, విఆర్ పురం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కారం సుందరయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా నిర్వాసితులకు పూర్తి న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు పాలకులు ఆలోచించడం లేదని, ప్రస్తుతం ప్రయారిటీ గ్రామాలలోని నిర్వాసితులను వారు మునుగుతారో, తేల్చుతారో అర్థం కాని పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. నిర్వాసితులతో ఆటలాడుకుంటున్నారు తప్పితే న్యాయం చేయాలని దృక్పథంతో ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట మొదటి కాంటూర్లో మునిగే గ్రామాల నిర్వాసితులకు ఇప్పటివరకు పూర్తి ప్యాకేజీ నష్టపరిహారం చెల్లించకుండా వారి గురించి ఒక్క మాట కూడా అధికారులు గానీ ప్రభుత్వం గానీ మాట్లాడడం లేదని, ఇప్పటికీ భూమి కేటాయించలేదని నష్ట పరిహారం ఇవ్వలేదని, కానీ అధికారులు మాత్రం పునరావాస కాలనీలు పూర్తి చేసి జూన్ లోగా పంపిస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. కాబట్టి నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి, నిర్వాసితులకు న్యాయం జరిగేవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సున్నం రాజులు, సోయం చినబాబు, మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, వడ్లాది రమేష్, తోడం రాజు, గుండిపూడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు. సత్యనారాయణ, తుర్రం బాబురావు, కారం సత్తిబాబు, పులి బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికీ నిత్యావసరాలు, నగదు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



యాదవ సంఘం మండల ప్రెసిడెంట్ మోడెం నరేష్ యాదవ్ మండల పరిధి రామవరం పంచాయతీ పరిధిలోని రామవరం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాద బాధితుల వద్దకు వెళ్లి సోలా నరసింహారావు కుటుంబాన్ని ఓదార్చి నిత్యవసర సరుకులు. ఆర్థిక సాయం 2000 వేల రూపాయలు బాధితులకు శుక్రవారం అందించారు. ఈసందర్భంగా మోడెం నరేష్ యాదవ్ మాట్లాడుతూ అగ్ని బాధితలకు మండల యాదవ సంఘం ఎప్పుడు పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏసమస్య వచ్చినా దృష్టికి వస్తే దాన్ని పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యాదవ సంఘం మండల వైస్ ప్రెసిడెంట్ మాడి ముత్యాలరావు యాదవ్, గ్రామ పెద్దలు మేకల గోపాలరావు, మాడి బాబురావు, సోలా ప్రవీణ్, మాడి వెంకటేశ్వర్లు, మాడి వీరన్న, సోలా సుబ్బారావు, వీరి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.

ప్రజాభూమి రాజమహేంద్రవరం,

# సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర ప్రగతికి మూలం

## - జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహి ళల హక్కులు సాధికారత, సమానత్వం కోసం బాల్యవివాహాలు నిరోధం వంటి అంశాలపై నినాదాలు చేస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించిన ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు పూజలందు కుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. భవిష్యత్తులో వివక్షత లేని సమాజం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆమె సూచిం చారు. దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతికి చరమగీతం పాడాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, డి ఆర్ డి ఏ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గైట్ ఫార్మసిలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాభూమి అమలాపురం



మహిళలు ఆత్మ ధైర్యంతో సవాళ్లను ఎదుర్కొని అన్ని రంగాలలో రాణించాలని గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి ధనరాజు అన్నారు. అంతరా ౙతీయ మహిళ దినో త్సవం పురష్కరించుకుని గైట్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహిం చారు. పోటీలలో విజేతలకు బహు మతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రామచంద్రన్ మహిళా అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం: జె సి టి.నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



అ మ ల ా ప ు ర ం లో ని సత్యనారాయణ గార్డెన్స్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8 న ఘనంగా నిర్వహించే ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక సత్య నారాయణ గార్డెన్స్ నందు వేడుకలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీ లించారు. ముఖ్య అతిథుల ప్రసంగాలు మహిళ లను గౌరవించడం అధికా రికంగా గుర్తింపు ఇవ్వడం లక్ష్యంగా ఈ వేడుకలను నిర్వహించి నట్లు తెలిపారు, పలు సాంస్కృతిక కార్యక్ర మాలు, సత్కార వేడుకలు, అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖలకు సంబంధించి ఉత్తమంగా నిలిచిన సంక్షేమ పథకాల స్టాల్స్, అదేవిధంగా వివిధ పథకాల నిర్వహణ తీరు పట్ల లబ్ధిదారుల ప్రజాభిప్రాయ సేకరణ అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు , భద్రతా చర్యలు ఇతర ప్రాధా న్యతా ఏర్పాట్ల ను సమీక్షించి, వేడుకలను విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన మార్పులను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్ ఐ సి డి ఎస్ పి డి శాంత్ కుమారి డిపిఎం విజయకుమార్ మెప్మా, పరిశ్రమల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు విద్య తప్పనిసరి: డాక్టర్ కవిత





ప్రజాభూమి,రామచంద్రపురం.

సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని డాక్టర్ కవిత సూచించారు. ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా డాక్టర్. కవిత విచ్చేశారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ, మహిళలు తప్పనిసరిగా చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు చేసుకోకూడదని, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుని బలంగా ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. మహిళా – దినోత్సవ హేడుకుల్లో భాగంగా కళాశాల మహిళా సిబ్బందికి వివిధ రకాల సాంస్కృతిక, సాంప్రదాయ పోటీలను నిర్వహించారు. ముఖ్యంగా మెహిందీ పోటాల్లో విద్యార్థులు తమతమ ప్రతిభను కనబరిచారు. అలాగే కార్యక్రమంలో విద్యార్థినిలచే సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చక్కగా వస్త్రధారణ, అలంకరణ చేసు కుని వేదికపై నడుస్తూ చూపరులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఒకే రంగు చీరలను ధరించి రావడం కార్యక్రమం మరింత అందాన్ని తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంతరించుకుంది .

# కారు, బైక్ ఢీకొని: ఒకరు మృతి..

ప్రజాభూమి గోకవరం



గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ శివారు ఆదర్శ కాలేజీ వద్ద కారు, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అల్లూరి జిల్లా వై.రామవరం మండలం దాలిపాడు గ్రామానికి చెందిన వలాల చిన్నబ్బాయి, గోకవరంలో కుటుంబంతో నివాసం ఉంటూ, జగ్గంపేట మండలం, గోవిందాపురం గ్రామంలోనే ఎంపియూపీ స్కూల్ లో అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు రోజులాగే మోటార్ సైకిల్ గోవిందాపురం వెళ్తుండగా, కొత్తపల్లి గ్రామంలోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రెడ్డి విజయ దుర్గని లిఫ్ట్ ఎక్కించుకుని వెళ్తుండగా, కొత్తపల్లి గ్రామ శివారు ఆదర్శ కాలేజీ వద్ద వెళ్లేసరికి జగ్గంపేట నుండి కొత్తపల్లి వైపుగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కార్ అతివేగంగా, ఎదురుగా వచ్చి బైక్ ను ఢీకొట్టాడు. బైక్ పై ఉన్న వలాల చిన్నబ్బాయి, వెనుక కూర్చున్న రెడ్డి విజయ దుర్గ ఇద్దరు రోడ్ పై పడిపోగా చిన్నబ్బాయి తలకు బలమైన గాయమై, అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ దుర్గకు గాయాలు అవ్వగా, ఆమెను చికిత్స కోసం గోకవరం సీహెచ్ కి తరలించారు. దేనిపై గోకవరం ఎస్సై పవన్ కుమార్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ వారం రోజుల్లో ప్రారంభం: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



స్థానికంగా సరైన ఉపాధి దొరకక విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చి మరలా వెళ్లాలనుకునే వారు విద్యాభ్యాస నిమిత్తం కుటుంబాలతో వెళ్లే వారి సౌకర్యార్థం విదేశీ వ్యవ హారాల హెల్ప్ డెస్క్ ను వారం రోజులలో ప్రారంభిస్తున్నట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ నందు కోఆర్డినే షన్ సెక్షన్ పోస్టల్ సూపరింటెం డెంట్ లతో సమావేశం నిర్వహించి హెల్ప్ డెస్క్ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లదలచిన భారతీ య పౌరులకు సహాయం అందించే ఒక ముఖ్య మైన మార్గదర్శిని గా ఈ హెల్ప్ డెస్క్ పనిచేస్తుం దన్నారు ఇది పలు రకాల సేవలను అందిస్తుందన్నారు. ముఖ్యంగా ఏజెంట్ల, సంప్రదింపుదారుల ద్వా రా విదేశాలకు వెళ్లి మోస పోకుండా ఈ విభాగం తో డ్పాటును అందిస్తుంద న్నారు. విదేశాలకు వెలగల్చిన వారు నేరుగా ఈ హెల్ప్ డెస్క్ ను ఆశ్ర యిస్తే 18 దేశాలలో విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనకు మార్గ నిర్దేశం చేస్తూ ప్రభుత్వపరంగా పాస్పోర్ట్ వీసా అనుమ తులకు సహకరిస్తుందన్నారు. ఎటు వంటి మోసపూరిత వదంతులు వచ్చినాఎట్టి పరిస్థితుల లోనూ ఏజెంట్లను సంప్రదింపుదారులను నమ్మి మోసపోవద్దని నేరుగా హెల్ప్ డెస్క్ ను ఆశ్రయించి చట్టబ ద్ధంగా విదేశాలలో అవకాశా లను అంది పుచ్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ముందు గా హెల్ప్ డెస్క్ లో అన్ని అంశాలు ధ్రువీకరించిన తదుపరి పాస్పోర్ట్ కొరకు పోస్టల్ శాఖకు సిఫార్సు చేస్తారని వారు పాస్పోర్టు కొరకు చర్యలు చేపడ తారని తదుపరి సంబం ధిత వీసా జారీకి సూచ నలు డెస్క్ ద్వారా ఇస్తారన్నారు. అదేవిధంగా విదేశాలలో అర్హతకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకా శాలు ఉన్నది లేనిది డెస్క్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందిం చేందుకు నలుగురు సిబ్బంది తో కూడిన హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు ఆ యొక్క దేశాలలో ఉన్న ఉద్యోగాలు భౌగోళిక పరిస్థితులు ఆహారపు అలవాట్లు ఆచార వ్యవ హారాలు గూర్చి కరపత్రం ద్వారా తెలియజేస్తారని ఆ దేశపు విదేశీ వ్యవహారాల అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రవాస భారతీయులను అన్ని అనుమతులతో పంపిం చేందుకు చర్యలు తీసు కుం టారన్నారు. అదేవిధంగా విదేశాలకు వెళ్లి వచ్చినవారు ద్వారా అక్కడి సమాచారాన్ని మరియు విదేశాలకు వ్యక్తు లను పంపే ఏజెంట్లు సంస్థలు ద్వారా కూడా సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని తెలిపారు. వీటన్నింటినీ క్రోడీకరించి విదేశాలకు వెళ్లే వారికి తగు మార్గ నిర్దేశం చేస్తూ చట్టపరంగా వెళ్లేందుకు చర్యలు గైకొనడం జరు గుతుందన్నారు. సర్టిఫికేషన్ విధివిధానాల నమూనాలను రూపొందించాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ యొక్క హెల్ప్ డెస్క్ కు నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి, సమన్వయ కర్తగా వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, హెల్ప్ డెస్క్ సిబ్బందిగా సత్తిబాబు, నాగేంద్ర కానిస్టేబుళ్ళను ఎస్ బి సఫియా, జి నాగ సుశీల గ్రామ సచివాలయ మహిళ కానిస్టేబుళ్లను నియమిం చడం జరిగిందన్నారు. వీరు ఉదయం 10 గంటల నుండి సాయం త్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటా రన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. ని శాంతి, డిఆర్ఓ మరియు నోడల్ అధికారి బిఎల్ ఎన్ రాజకుమారి సమన్వ యకర్త జి రమేష్ ఇండియన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్ నవీన్ కుమార్, పోస్టల్ అధికారి అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# పేదవారికి వరం జన రిక్ ఔషధ కేంద్రాలు: ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



మందులు కొనలేని పేద వర్గాలకు ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలు ఒక వరంగా మారాయనిఅమలాపురం శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాల 7వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలలో దాదాపు 50 నుంచి 90 శాతం అతి తక్కువ ధరలకే బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యత కలిగిన మందులు అన్ని రకాల జబ్బులకు ఈ కేంద్రాలలో లభిస్తాయ న్నారు. ఈ కేంద్రాలలో బీపీ, షుగర్, కిడ్నీ, క్యాన్సర్, థైరాయిడ్ ఇతర అనేక రకాలైన జబ్బులకు మందులు లభిస్తాయని తెలిపారు. ఆర్థిక భారంతో మందులు కొనలేని పరిస్థితులలో ఉన్న వాళ్లకు ఈ కేంద్రాలు ఒక మంచి అవకాశమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు పీఎం జన ఔషధ జనరిక్ షాపులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవ నాన్ని కొనసాగించాల న్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ బ్రాండెడ్ మందులు శస్త్రచికిత్సా వినియోగ వస్తువుల యొక్క అధిక ధర కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి చాలా మంది ప్రజలు తగిన ఆరోగ్య సంరక్షణ చికిత్సలను పొందలేకపోతున్నారని, ఇలాంటి పరిస్థితుల లో నిరుపేదలకు ఈ యొక్క జన ఔషధీ కేంద్రాలు వారి పాలిట కల్పతరువుగా మారి వైద్య సేవలు సులభంగా పొంద గలుగుతున్నార న్నారు.జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి ఎం దుర్గా రావు దొర మాట్లాడుతూ అభాగ్యులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు ప్రధాన మంత్రి జన్ ఔషధి కేంద్ర యోజన జన్ ఔషధి కేంద్రాలను స్థాపించడం ద్వారా, ప్రజలు తక్కువ ధరలో బ్రాండెడ్ మందులతో సమానంగా ఔషధాలను పొందగలుగుతున్నార న్నారు జిల్లా వ్యాప్తంగా పది జనరిక్ ఔషధ కేంద్రాలు నడుస్తున్నాయన్నారుల వ్యాధి నివారణ ఔషధాలను ఉచితంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ రూపేష్ మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజాప్రతినిధులు ఎం ప్రభాకర్ ఏ జయలక్ష్మి పి ధర్మపాల్ నల్ల చిట్టిబాబు వలవల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# హిదూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి....

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు

ప్రజాభూమి గోకవరం



హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జరిగిన శ్రీశ్రీదేవి శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునఃనిర్మాణం మరియు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఇతర మతాలను గౌరవిస్తూ హిందూవులందరూ కలిసికట్టుగా ఉండి, మన ధర్మాన్ని పరిరక్షించుకోవడం కోసం కృషి చేయాలని కోరారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గంలోని ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్య, వైద్యా, ఆర్థిక పరంగా వేలాదిమందికి సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, రాయపాటి గోవిందు, దేశాల నరేష్, పసల గణేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# మోడ్రన్లో విలువలతో కూడిన విద్య అందించడం అభినందనీయం ...!

## జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.





విలువలతో కూడిన విద్యను అందించడంలో మోడరన్ విద్యాసంస్థల కృషి అభినందనీయమని కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో ముచ్చిమల్లిలో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందజేయడానికి మోడరన్ విద్యాసంస్థలు నిత్యం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం డివైఈవో రామలక్ష్మణ మూర్తి మాట్లాడుతూ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి విశేషమైన కృషి చేసిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శనీయం అన్నారు. అలాగే ఎంఈఓ కె. వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో సంస్థను నడిపిస్తున్న ఘనత జి.వి.రావుకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే అంశాలను సీఐ వెంకటనారాయణ,అడిషనల్ ఎస్సై భుజంగరావులు ఈసందర్భంగా అభినందించారు. సిఐ మాట్లాడుతూ చిన్ననాటినుండి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇక్కడ విద్యార్థులకు నిర్వహించిన కాన్ఒకేషన్ కార్యక్రమం హైలైట్ గా నిలిచించి.

ఈ సందర్భంగా ఏబిసి ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడమే కాక, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భరోసాగా నిలుస్తూ,వారి ఉన్నతికి తోడ్పడేలా అకాడమిక్ ప్రణాళికతో ప్రతి విద్యా సంవత్సరం ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ మోడరన్ సుదీర్ఘ విద్యాప్రస్థానంలో లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా తీర్చిదిద్దడం గొప్ప ఆత్మసంతృప్తి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడంలో మోడరన్ తనదైన ముద్రను కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిసి ప్రైమరీ స్టాఫ్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హసన్ బాధ సచివాలయంలో దరఖాస్తులు స్వీకరణ.

ప్రజాభూమి, రామచంద్రపురం.



మంత్రి వాసంశెట్టి సుభాష్ , రాష్ట్ర గృహ నిర్మాణ ఆదేశానుసారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ 2.0 పథకంలో భాగంగా అర్హత కలిగిన లబ్ధిదారులనుండి గృహ నిర్మాణం చేపట్టేందుకునేందుకు లోషన్లు నిమిత్తం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో సచివాలయం సిబ్బంది సహకారంతో దరఖాస్తులు స్వీకరించారు. దీంతో అర్హత కలిగిన గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఈసంధర్భంగా గ్రామస్థులకు సూచించారు. అలాగే ఇక్కడ స్వీకరించిన దరఖాస్తులు అన్నీ సంబంధింత అదికారులకు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# అభ్యుదయ రైతులకు శిక్షణ

ప్రజా భూమి గండేపల్లి.



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం వారు మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన సర్పంచులకు,అభ్యుదయ రైతులకు ప్రతి గ్రామ పంచాయతీకి చేరువలో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతులకు ఏ విధంగా పరిశోధన మరియు విస్తరణ ద్వారా చేయూతనందిస్తుందో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో అభ్యుదయ రైతులకు మరియు సర్పంచులకు తెలియజేశారు.

## ఆవులకు గేదెలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధిక టీకాలు వేయించాలి

ప్రజా భూమి ముద్దనూరు



ఆవులకు గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకా వేయించాలని వెటర్నరీ డాక్టర్ వాసా శ్రీనివాస మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం ఆవులకు, గేదెలకు గాలి కుంటు టీకాలు, పెయ్యి దూడలకు బ్రూసెల్లా టీకాలు వేయడము జరిగినది. ప్రతి పాడి రైతులు వారి ఆవులకు, గేదెలకు, ఎలాంటి వ్యాధులు చదవకుండా జంతువుల పెంపకం దారులకు పాటించవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమం అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్ లావణ్య, శశి రేఖ, అటెండర్ వీరేంద్ర పాల్గొన్నారు.

## పాఠశాలలోని 3,4,5 తరగతుల విలీనాన్ని ఆపాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సంస్కరణల పేరుతో పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలల లోని 3.4,5 తరగతులను ఒంటి మిట్ట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విలీనాన్ని ఆపాలని, ప్రాథమిక పాఠశాలగానే ఉంచాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠకశాల పెద్దకొత్తపల్లి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ మద్దిరాల రమాదేవి, ఇతర సభ్యులు మరియు తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు పాఠశాల లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పేదలు, చిన్నపిల్లలను అంతదూరం పంపేటపుడు రహదారులలో వాహనాల వేగం, రద్దీ దృష్ట్యా పిల్లలకు ప్రమాదకరమనీ, అంతదూరం పంపలేక కొందరు పిల్లలు బడి మానివేసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావున 3,4,5 తరగతుల విలీన ప్రతిపాదన విరమించుకోవాలనీ కోరారు. సమావేశంలో పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. తీర్మాన ప్రతిని మండల విద్యాశాఖ అధికారికి అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుడు హరినాద్ రెడ్డి తెలిపారు.

## మహిళలు ఎందులోనూ తీసిపోకూడదు : ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల లో భాగంగా ఏడవ రోజు ఐసీడీస్ ఆధ్వర్యంలో స్థానిక అహోబి లాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో ఐసీడీస్ సిబ్బంది విద్యార్థిని ల చే నిర్వహించిన 2 కె రన్ ను పులివెందుల ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి, ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ఇంట, బయట ఎందు లోనూ తీసిపో కుండా అన్నింటిలోనూ ముందంజలో ఉండాలని, ఆర్థికంగాను, మానసికంగాను, శారీరకంగాను దృడం గా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాము లు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మం లో ఐసీడీస్ సూపర్ వైజర్ లు మాబున్ని, సరితా దేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఫ్రైడే-డ్రైడే కార్యక్ర మం

### డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే నాగ రాజు

ప్రజాభూమి, కడప సిటీ :



కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు ఈరోజు ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్నినిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా కడప నగరములోని నాగరాజు పే ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కే oద్రం నూండి ర్యాలీ నిర్వహిం చి పట్టణ వీధులలో ఇంటి చుట్టుపక్కల పాత టైర్లు, త్రాగి పడవేసిన కొబ్బరి బొండాలు లేకుండా చూసుకొని, నిల్వ ఉన్న నీటిలో లార్వా లేకుండాచూసు కొనవలెనని,పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలి అని, వారాని కి రెండుసార్లు డ్రమ్ములన్నీ శు భ్రం చేసుకుని ఆరబెట్టిన తర్వా త తిరిగి నీటిని పట్టుకోవాలని డి ఎం హెచ్ ఓ చెప్పారు. ఈ కా ర్యక్రమంలో డాక్టరువరుణ్,ఎపడమోలజిస్ట్ కాజా మొహిద్దిన్, ఏ.ఎం.ఓ.వెంకట్ రెడ్డి, డిప్యూ టీ డెమో రమణమ్మ,ఎం.పి.హె చ్.ఈ.ఓ.శేఖర్ రెడ్డి, సూపర్వై జర్,ఏ.ఎన్.ఎం. ఆశాలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

### డాక్టర్ హేమలత, డాక్టర్ ఇలవరసి

ప్రజా భూమి:దువ్వూరు



దువ్వూరు మండలం లోని నీలాపురం పరిధిలో ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు ఎఫ్.డి.పి లో భాగంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హేమలత గారు పాల్గొని ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. గర్భవతులను పరీక్షించి వారికి అవసరమైన చికిత్సను అందించి మరియు ఆహారం పట్ల హై రిస్క్ గర్భం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతకుమారి, సి.హెచ్.ఓ. ఇలవరసి, ఏ.ఎన్.ఎం అంబిక మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి,కుమారి పాల్గొన్నారు..

## కాలువ పైకప్పు..ప్రాణాలకు ముప్పు :ఆదమరిస్తే అంతే సంగతులు

### నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజాభూమి, పులివెందుల



కాలువ పై ఉన్న కప్పుతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానికులు అంటున్నారు. పులివెం దుల పట్టణంలోని పార్నపల్లె రోడ్డు కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న కాలువపై చాలా సంవత్సరాల క్రితం కాలవపై కప్పును ఏర్పాటు చేశారు. అయితే కప్పు ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలు కావడం తో స్లాపు కప్పు కులాడానికి సిద్ధంగా ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బ్యాంకు లోకి వెళ్లేటప్పుడు పొరపాటున స్లాప్ మీద కాలు వేస్తే స్లాబ్ కాస్త కూలీ కాలవలో పడితే అంతే సంగతులు. బ్యాంకు ఎదురుగా కాలువపై ఏర్పాటు చేసిన కప్పు కూలటానికి సిద్ధంగా ఉందని తెలిసి నప్పటికీ, అటు బ్యాంకు అధికారులు , ఇటు మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యానికి చిరునామాగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా కాలువ లో పడి ప్రాణాలకు ముప్పు వాటిల్లితే భారీ మూల్యం చెల్లిం చుకోవాల్సిందే. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రమాదం సంభవించక ముందే కాలువపై కూలడా నికి సిద్ధంగా ఉన్న పైకప్పును తొలగించి కొత్త స్లాబ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీరామ జయరామ జయ జయ రామ"మంత్రోచ్చారణలతో రామతారక హెూమం

### టీటీడీ ఆధ్వర్యంలో సహస్రకలశావాహన, రామతారక హెూమం, శ్రీమద్రామాయణ హెూమం ఘనంగా నిర్వహణ

ప్రజాభూమి ఒంటిమిట్ట:





దక్షిణ భారతదేశ అయోధ్య గా పేరుగాంచిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం ప్రాంగణంలో జరుగుతున్న మహా సంప్రోక్షణ ఉత్సవాలు మూడవ రోజు శుక్రవారం వైభవంగా నిర్వహించ బడ్డాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వ ర్యంలో ఆలయంలో వివిధ వైదిక క్రతువులు, హెూమ యాగాలు, విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మూడవ రోజు వైదిక కార్యక్రమాలుఈ మహా సంప్రోక్షణ మూడవ రోజు అనేక పవిత్ర హెూమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించ బడ్డాయి. ముఖ్యంగా భగవత్పుణ్యాహం, చరుస్థానార్చన, సహస్రకలశాభిషేకం, రామతారక హెూమం, శ్రీమద్రా మాయణ హెూమం, పవమాన పంచసూక్త హెూమాలు ఘనంగా నిర్వహించారు. భగవత్పుణ్యాహం – ఆలయ పవిత్రత కోసం తొలి ఘట్టంఈ కార్యక్రమంలో భాగంగా భగవత్పుణ్యాహం నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని పవిత్రీకరించారు. పవిత్ర జలాలతో అభిషేకం చేసి, వేద మంత్రోచ్చార ణలతో శుద్ధి కార్యక్రమాలు నిర్వహిం చారు. కలశాలతో భక్తులు, అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసి, పద్మ, బిల్వ, మామిడి ఆకులతో కలశాలను అలంకరించి, భగవాన్ శ్రీరామునికి విశేష అభిషేకం చేశారు. రామనామ మహత్యానికి ప్రతీక"శ్రీరామ జయరామ జయ జయ రామ" మంత్రోచ్చారణలతో రామతారక హెూమం నిర్వహించారు. శ్రీరాముని భక్తి మార్గాన్ని బోధించే ఈ హెూమంలో భక్తులు భాగస్వాము లయ్యారు. పవమాన పంచసూక్త హెూమం – శుద్ధి, పవిత్రతకు ప్రతీక ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణవేద సూత్రాలను పఠిస్తూ పవమాన పంచసూక్త హెూమం నిర్వహించారు. ఈ హెూమం వేదోక్త శుద్ధికి, భక్తుల పాప విమోచనానికి కారణమవుతుందని అర్చకులు వివరించారు. విమాన గోపుర ఛాయా స్నానం – ఆలయ శోభ పెంపొందించేం దుకు విశేష పూజ మూడవ రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించారు. . తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. సాయంకాలం 5:30 నుంచి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, చతుస్థానార్చనము, మూర్తిహెూమము,పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రా ణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి .



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్) చెక్కులను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) లబ్దిదారు లకు శుక్రవారం టిడిపి కార్యాలయంలో అందజే శారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని కష్టకాలంలో కూడా ముఖ్యమంత్రి సీఎం చంద్రబా బు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నారన్నా రు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులు కె. రాధ , రావులకొలను 43,565 రూ,బి. రామగంగి రెడ్డి వెంపల్లె 3,50,000 రూ,బి. షికినా బేగం, పులివెందుల 3,75000 రూ,ఎస్.మహబూబ్ బాష సింహాద్రిపురం 1,34,077 రూ,ఏ.విష్ణు ప్రియ ,పెర్నపాడు 80,032 రూ,జె.అంకమ్మ, నల్లపురెడ్డి పల్లె 3,54,253 రూ,భరత్ యాదవ్ వ్ ,పెద్ద జుటురు 30,000 రూ,కె.శంకర గురజాల 51,310 రూ,వెంకట శివ. వెంపల్లె 40,000 రూ, ౭.మల్లమ్మ ముత్తుకూరు 25,000 రూ,పిలక్ష్మీ దేవి ఎల్ .సింహాద్రిపురం40,000 రూ,ఆర్.మహతిస్వ ర్ రెడ్డి సింహాద్రిపురం 40,000 రూ,హుస్సేన్ పిరా. విరన్నగట్టు పల్లె 80,695 రూ, వి.అభిషేక్ రెడ్డి.వెలిదండల్లా. 49,622 రూమొత్తం 14మంది లబ్దిదారులకు గాను 18,34,554/- రూపాయలకు సంబంధించిన చెక్కుల ను బీటెక్ రవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ రంగనాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధన కై మార్చి 12న మహా ధర్నా ను జయప్రదం చేయండి సి పి ఎం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మం గారి మఠం మండలంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవింద్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ.....రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తు న్నారని వారికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేక పొట్టకూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు ఆటో భవన నిర్మాణ ఉపాధి హామీలకు వెళ్తున్నారని, ఆ పనుల్లో కూడా పోటీ పెరిగి చేతినిండా పని దొరకక సుధూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారు అన్నారు. ఈ మధ్యకాలంలో అనంతపురం, పల్నాడు, సత్య సాయి, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలో పనికి వెళ్లి వస్తుండగా కూలీలు పెద్ద సంఖ్యలో ప్రమాదంలో చనిపోతూ ఉంటే వారి కుటుంబాలు దిక్కులేని అనాధల్లా తయారవుతున్నారు. ఇంత దారుణమైన పరిస్థితి పేదలు ఎదుర్కొంటున్న వీరి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి చట్టాలకి డబ్బులు తగ్గించాలని ప్రజా పంపిణీకి కోత విధించారని వారన్నారు. వ్యవసాయ రంగంలో కూలి పని చేసుకుని జీవిద్దాం అన్న పని దొరకడం లేదని నాట్ల నుంచి నేర్పిటి వరకు యంత్రాలు వచ్చాయని ఒక పక్క పని లేక పేదలు వందల కిలోమీటర్లు వలసలు పోతుంటే మరోపక్క కూలీలు దొరకడం లేదని సంపన్నులు దుష్ప్రచారం చేయడం దారుణమని పైన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మన హక్కుల సాధన కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి మన డిమాండ్ల సాధన కోసం మార్చి 12వ తేదీ బుధవారం విజయవాడలో మహా ధర్నా చేపట్టాం ఈ మహా ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గురు బ్రహ్మచారి, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరవింద్ లు పాల్గొన్నారు.



## నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకూడదు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకూడదు అని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ ఇంజినీర్ చిదానంద రెడ్డి కలిసి పట్టణంలోని మంగళ కాలని లో పర్యటించి కాలని నందు వున్న నీటి సరఫరా పైప్ లైన్ వాల్వ్ లను పరిశీలించారు. ఈ సందర్భం గా స్థానికులు పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం కలగకూడదని అన్నారు. సచివాలయం అమెనిటీ సెక్రటరీ నీటి సరఫరా లైన్ మెన్ తో కలిసి ప్రతి రోజు ఉదయం వార్డుల లో తిరుగుతూ ఎక్కడ నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

## సమాజ, కుటుంబ సేవల్లో మహిళల పాత్ర ఎనలేనిది- ప్రిన్సిపాల్ యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె







సమాజ సేవలో, కుటుంబ సేవల్లో మహిళల పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం ఆ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రజిత మాట్లా డుతూ మధర్ థెరిస్సా, ఝాన్సీ లక్ష్మీబాయి, కల్పన చావ్లా, ద్రౌపది ముర్ము వంటి ఎందరో వీర మహిళల జీవితాలు ఆదర్శమన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమని, అందుకు అనుగుణంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు ఏఎస్పై శ్రీనివాస మూర్తి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్మయి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, కేశమ్మ, రేష్మ, గంగాధర్, మాధవరావు, సుధాకర్, రాజారెడ్డి, అరవింద్, వినోద్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి మఠం మండలం లో మాజీ మంత్రివర్యులు డీ యల్ రవీంద్రారెడ్డి పర్యటన

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం లోని తేదేపా నాయకుడు శ్రీయపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్వగృహానికి మాజీ మంత్రి డియల్ రవీంద్రా రెడ్డి చేరుకొని వారి మామ ఆరోగ్య విషయం అడిగి పరామర్శించారు. అనంతరం డీ యల్ అభిమానులతో మాట్లాడారు. అక్కడినుండి బ్రహ్మం గారి మఠం మండలం భాకరాపేట లోని నాగరాజ స్వామి ఇంటికి చేరుకున్నారు. నాగరాజ స్వామి వారికీ స్వాగతం పలికి, వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముడుమాల పోలిరెడ్డి,యస్ ర్ శ్రీనువాసుల రెడ్డి, డీ యల్ అభిమానులు పాల్గొన్నారు.

## 14 న ఛలో పీఠాపురం ను జయప్రదం చేయండి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 14 వ తేదీన పిఠాపురం లో జరుగుతున్న నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు బయలుదేరి సభను విజయవంతం చేయడానికి తరలి రావాలని పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకుడు డా దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరౌతున్నారని కాబట్టి పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కావున సభకు రాదలచిన వారు దాసరి రవిశంకర్ సెల్ ఫోన్ నెంబర్ 9440305962 ను సంప్రదించి, మీ పేర్లను ఆధార్ నంబర్ తో నమోదు చేసుకోవాలని కోరారు.

## తాత స్ఫూర్తిని ఆస్తులుగా స్వీకరించాలి తనయుడికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆశీర్వాదం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తాత స్ఫూర్తిని వారసత్వ ఆస్తిగా తీసుకొని ఆయన తరహాలో ఎదగాలని తన తనయుడికి వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆశీర్వదించారు. తన తనయుడు జన్మదినాన్ని పురస్కరించుకొన్ని ఘనంగా వేడుకలు నిర్వహించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తన పుత్ర రత్నం వందేళ్లు జీవించాలని ఆశీర్వదించడంతో పాటు తాత జీవన శైలిని ఆచరణాత్మకంగా పాటించాలని కుమారుడికి హితబోధచేశారు. ఓ ఉపాధ్యాయుడిగా తన తండ్రి విద్యాబోధనతోపాటు ఎంతోమంది పేద విద్యార్థులను చదవడానికి ఎంతో ఆర్థిక సహాయ సహకారాలు అందించే వారు అని వారి సేవలను గుర్తుచేసుకొన్న ఆయన తాత జీవన శైలీలో ఓర్పు, మంచితనం, ఆయన మేలు చేసే స్వభావాన్ని జీవితంలో ఆచరించాలని తన కుమారుడికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు.

## మార్కాపురం జిల్లాగా ప్రకటించాలి

### స్వతంత్ర అభ్యర్థి సామాజిక సేవా కార్యకర్త పొట్టి సుబ్బారావు డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లాగా వెలుగొండ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీని వెంటనే పూర్తి చేయాలిఅని స్వతంత్ర అభ్యర్థి మరియు సామాజిక సేవా కార్యకర్త పొట్టి వెంకట సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకీ నా విన్నపం గతంలో మార్కాపురం జిల్లా కొరకు జిల్లా పోరాట కమిటీ తరఫున అనేక నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో మమ్మల్ని మా సభ్యులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారు. పోరాటాలను నేరుగాడ్చే విధంగా ప్రయత్నాలు చేశారు మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మిమ్మల్ని కలసి మా ప్రాంతం యొక్క సమస్యలను వివరించి మార్కాపురం జిల్లాలో చేయాలని విన్నవించాము మీరు దానికి సానుకూలంగా స్పందించడం జరిగింది. మేము అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లాను చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది మార్కాపురం మీరు వచ్చినప్పుడు బహిరంగ సభలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా చేస్తారని చెప్పడం జరిగింది ఈనెల 8న జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్కాపురం పట్టణానికి విచ్చేస్తున్నారు కావున మార్కాపురం జిల్లాపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆశిస్తూ పశ్చిమ ప్రాంత ప్రజల కోరికలు నెరవేరుస్తారని విశ్వాసం తో ఉన్నామని ఆయన అన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు మరియు మార్కాపురం జిల్లా చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం రాష్ట్ర ముఖ్యమంత్రి వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా కు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక కోర్టు సెంటర్ నందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశ అభివృద్ధికి ఉన్న ఏకైక మార్గం వెలుగొండ ప్రాజెక్టు అని వెంటనే పూర్తి చేయాలని వచ్చే వరద సీజన్ నాటికి వెలుగొండ జలాలను ప్రజలకు అందించాలని అందుకొరవునంగా బడ్జెట్ సవరణ చేసి.రెండువేలకోట్లుకేటాయించాలని వారు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా ప్రకటించి మార్కాపురానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పిన మాటకు కట్టుబడి రేపటి బహిరంగ సభలో మార్కాపురం జిల్లా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. పశ్చిమ ప్రకాశం కేంద్రమైన మార్కాపురంలో మెడికల్ కాలేజీ లేక వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తూ మార్గమధ్యలోనే మరణించే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం 80% పూర్తయిన మార్కాపురం మెడికల్ కాలేజీని వెంటనే పూర్తిచేసి ప్రభుత్వ నిర్వణంలో నడపాలని వారు డిమాండ్ చేశారు. రేపటి ముఖ్యమంత్రి పర్యటనలో పశ్చిమ ప్రాంతానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అందుకొనుగుణంగా నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ మండల కార్యదర్శి డీకేఎం రఫీ, గుమ్మ బాలనాగయ్య, పి రూబెన్ ఎస్.కె నన్నేసా నాగరాజు విక్టర్, పి మల్లికార్జున నాగయ్య, రాజబాబు చిన్ని, తదితరులు పాల్గొన్నారు

## సోలార్ పై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్

సోలార్ పీవీ ఇన్స్టాలర్ ( సూర్య మిత్ర) శిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రంలలోని నిరుద్యోగ యువతకు సోలార్ ఎనర్జీ లో "సోలార్ పీవీ ఇంస్టాలర్- సూర్యమిత్ర" వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందిస్తున్నారన్నారు ఐటిఐ,డిప్లొమా, బీటెక్ పాస్ అయిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ లో ఎంపిక ప్రక్రియ రుగుతుందని కావున ఆసక్తి కల అభ్యర్థులు మార్చి నెల 10 వ తేదీ లోపు హాజరు కావాలన్నారు. సుమారు 90 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పిస్తామని, శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వబడును. అర్హతలను బట్టి సోలార్ విద్యుత్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు . యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 99851 42155 , 9032382762 నంబర్ల పై సంప్రదించాలని ఆయన తెలిపారు.

## జనసేనఆవిర్భావసభనువిజయవంతం చేయండి జనసేన కార్పొరేటర్లు పిలుపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం త్వరలో జరగబోయే జనసేన ఆవిర్బావ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు,పార్టీ వీర మహిళలు ఒంగోలు లో పిలుపు నిచ్చారు.శుక్రవారం ఒంగోలు లోని మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయం లో పార్టీ ప్లీనరి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈరోజు సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ నెల 14 వ తేది పీఠా పురం లో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.పార్టీ నాయకులు బాలినేని సార్థ్యంలో జిల్లా నలుమూలల నుంచి భారీగా ప్లీనరీ కి రావాలని పిలుపు నిచ్చారు. ఈరోజు కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ వెలనాటి మాదవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, ఈదర వెంకట సురేష్ బాబు యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ,తాడికృష్ణలత, గోపాలరెడ్డి,గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య,పోకల నరేంద్ర, గంధం నరేష్,భూపతి రమేష్,పోకల వేణు, శేషగిరి,పోకల హనుమంతరావు,గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు,రాఘవ, అజీజ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో అడ్వాన్స్ లైజన్ సెక్యూరిటీ

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా ఐఏఎస్ జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపియస్ మరియు ఎస్ ఎస్ జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ఏఎస్ఎల్ నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాటులను పరిశీలించారు .దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్‌కి సంబంధిం చిన రూట్ ను పరిశీలించారు .హెలిప్యాడ్ ప్రదేశం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, మహిళలు లోపలకి వచ్చే/పోయే మార్గములు, వి వి ఐ పి/ వి ఐ పి వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు.మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలుహాజరవు తున్నందువలన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులు ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగేశ్వర రావు,ఎస్ ఎస్ జి.అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ ఎస్ జి డిఎస్పీ పోతురాజు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, స్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, సీఐలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు



## ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ వీరగంగమ్మ తల్లి ఉత్సవాలు

### అమ్మవారిని దర్శించుకున్న - తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండలం పరిధిలోనీ మలకాటి పల్లె సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరంగమ్మ తల్లి ఉత్సవాలు శుక్రవారం నాడు ప్రారంభమయ్యాయి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు గారితో కలిసి గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అక్కడే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకుముందు స్థానిక హరిత రెస్టారెంట్ నందు టిడిపి నాయకులు కార్యకర్తలు చమర్తికి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి



మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,మండల నాయకులు కుమారి శివారెడ్డి,సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, కాంట్రాక్టర్ రమణ, రాచపల్లి సురేష్ రాజు,శ్రీనివాసరాజు,ఒంటిమిట్ట హరినాథ్ రెడ్డి,కుడుములూరు రమణ,మామిళ్ళ శ్రీహరి,చింత గింజల సుబ్రహ్మణ్యం బోడిచర్ల శ్రీనివాసులు,అరవ లక్ష్మీ రెడ్డి, మౌలాలి,డాక్టర్ శివకుమార్, చెరువు సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి,పసుపులేటి రమణ,నల్లగొండు గంగిరెడ్డి, సీతాపురం రాజా,శంకర్,అద్దాల చెన్నయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో డిఎస్పి భావన కు సన్మానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

పట్టణంలోని డీఎస్పీ ఆఫీస్ నందు లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు ముందస్తు మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు డిఎస్పి భావన పుతి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవప్రదంగా సన్మానించడం చాలా సంతోషకర విషయం అని, వివిధ రంగాలలో మహిళల విజయాలను గుర్తించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలందరూ మహిళా సాధికారత దిశగా పయనిస్తూ,ధైర్య సాహసాలతో ముందుకు



వెళ్లాలని తెలియజేశారు. లోకా సమస్త హ్యూమన్ రైట్స్ రాయలసీమ జిల్లాల విభాగ జనరల్ సెక్రెటరీ జె.శ్రీనివాసులు, మహిళా విభాగ జనరల్ సెక్రటరీ ఆర్.రెడ్డి ప్రసన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి.చౌడేశ్వర రావు, వై.మధుసూదన్ రెడ్డి, పి.రామచంద్ర, కడప జిల్లా చైర్మన్ పి.వెంకట్ యాదవ్, డైరెక్టర్ ఎన్.సి.ఓబులయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా మహిళలు పురుషులతో సమానంగా హక్కులు కలిగి ఉన్నారని, మహిళలు వారి పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించి ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని వివరించారు. లోకా సమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులందరూ కలిసి శాలువాతో డీఎస్పీ భావన పుతి, ఏఎస్ఐ ఎ.వి.రాజామణి ని గౌరవప్రదంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ పొద్దుటూరు పట్టణ చైర్మన్ ఎన్.సుధీర్ కుమార్, నియోజకవర్గ చైర్మన్ జె.చంటి, సభ్యులు సి. కళ్యాణ్, పి.నరసింహ, ఇ.వెంకటసుబ్బయ్య, ఆర్.గురు నందన్, ఎ.వి.సుబ్బయ్య, ఎమ్.సుచరిత, ఎస్.సుదర్శన్, ఎస్.కేశమ్మ, పి. సుమలత, పి.సుజాత, వర్ధిని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారైటీ లో యుద్ధ నారి అహిలియా భాయ్ జన్మదినోత్సవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానికసాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యములో అహిలియా భాయ్ జన్మదినోత్సవం మరియు మార్చ్ 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కళాశాలలో నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం కో ఆర్డినేటర్ చిన్న సురేష్ బాబు (సివిల్ హెచ్.ఓ.డి) మాట్లాడుతూ అహిలియ భాయ్ జీవిత విశేశాలను క్లుప్తంగా తెలియజేసారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అహిలియా భాయ్ 19 ఏల్ల వయసులోనే బ్రిటిష్ సైన్యమును ఎదిరించి మహిళలకు సమాజములో గౌరవమును సంపాదించిపెట్టింది అన్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ అహిలియా భాయ్ దాతృత్వము, బహుళ దేవాలయాల నిర్మాణము, బావులు, శిల్పకళను ప్రోత్సహించి మహిళా లోకానికి మార్గదర్శకురాలు




అయ్యారన్నారు. అనంతరము ముందస్తు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అధ్యాపకురాళ్లకు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి లు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంజాయి రవాణాపై ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో టూ టౌన్ సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఆకస్మిక



తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఆర్థిక అవసరాలను తీర్చుకోగలగాలి - డిఎస్పీ భావన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఆర్థిక అవసరాలను తీర్చుకోగలగాలని డిఎస్పీ భావన సూచించారు. స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు శుక్రవారం జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు డిఎస్పీ పి.భావన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. పురుషులకంటే మహిళలు క్రొత్త ఆలోచనలతో అనేక ఆవిష్కరణలను చేయగలరని ఇటీవలి కాలంలో నిరూపించారని తెలిపారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేయాలన్నారు. ఇందుకు ఉదాహరణ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని, అంతేకాకుండా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహిళామణులు మదర్ తెరీసా, కల్పనా చావ్లాలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో పరులకు,దేశానికి సేవచేయాలని వివరించారు.




మరియు మహిళలు సాంకేతికతను ఉపయోగించి సంఘంలో జరుగుతున్న వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించాలని తెలిపారు. లింగ సమానత్వం ద్వారా స్థిరమైన సమాజ రూప కల్పన చేయగలమని, మహిళలు అనుకున్న లక్ష్యంగా ముందుకు సాగాలంటే అది చదువుతోనే సాధ్యమని, ప్రతి ఒక్క విద్యార్థిని విలువలతో కూడిన విద్యను అభ్యసించి చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు ఆకాంక్షించారు. గత వారం రోజులుగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కె. లావణ్య కుమారి, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వి.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ రజనీకాంత్ రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677